క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
బుధవారం, ఏప్రిల్ 09, 2025 | సంపుటి - 20 | సంచిక 187 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు..



### ఆ ఐదుగురికి ఉరి శిక్ష ఖరారు

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో 2లో



## మోదీ ప్రభుత్వంలో దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలెరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు.

మిగతా 2లో




## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం నాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ– వ్యవహారాల

## పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

**జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు**
**మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి**
**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**
**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**



అహ్మదాబాద్ : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా 2లో

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

**బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం**
**బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన**
**తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట**



న్యూఢిల్లీ : తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది.

మిగతా 2లో

# కెటిఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండ సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి,మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. ఇద్దరు జాన్ జబ్బలు అని అన్నారు. ఇద్దరూ కలిసే తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలోని బిఆర్ఎస్ నాయకులు అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరినీ జైలుకు పంపిస్తానని అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు జైలుకు పంపడంలేదని ప్రశ్నించారు.**


### రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు ఇదే నా సవాల్.. సిద్ధమా?: కేంద్ర మంత్రి బండి సంజయ్..

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరూ కలిసే తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పలు కేసుల్లో కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతుందే రేవంత్ రెడ్డి అని అన్నారు. వారిద్దరూ మంచి దోస్తులని, అందుకే చెన్నై డీలిమిటేషన్ మీటింగ్‌కు కలిసే వెళ్లారని చెప్పుకొచ్చారు. త్వరలో డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో జరగబోయే మీటింగ్‌ను సైతం ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. అలాగే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో పార్లమెంట్‌లో ఓటు వేయించారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మజ్లిస్ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించలేదని ఆరోపణలు గుప్పించారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మాత్రం మారలేదని ఆగ్రహించారు. ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. కాపాడేది రేవంత్ రెడ్డే.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..”తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అపవిత్ర పొత్తు కొనసాగుతోంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రాణ మిత్రులుగా మారిపోయారు. అందుకే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసులను ముఖ్యమంత్రి నీరుగారుస్తున్నారు. కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అడ్డుపడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా–ఈ రేస్, ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు రేవంత్ రెడ్డే మొదట్లో చెప్పారు. కానీ, కేటీఆర్‌తో కుమ్మక్కై ఆ కేసులను నీరుగార్చేందుకు సీఎం ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు. అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీ, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు.

మిగతా 2లో

## ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

**అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం**
**కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి**



హైదరాబాద్ : సింగపూర్‌లోని స్కూల్‌లో అగ్ని ప్రమాదం కారణంగా కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలు కావడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలిసారి స్పందంచారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరకు పర్యటనలో ఉండగా తనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. తన కుమారుడు మార్క్ శంకర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు.

## బీజేపీ రేవంత్ మధ్య రహస్య బంధం

### కేటీఆర్ షాకింగ్ కామెంట్స్




హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఇవాళ (మంగళ వారం) బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్‌పై చర్యలేవీ... రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్రం భూముల అమ్మకం ఆపలేదా ... రేవంర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు. జాతీయ పార్టీలను 2లో



## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

**71శాతం పనులు పూర్తి కావచ్చాయి**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

విజయనగరం : భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,- టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర 2లో

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు..

అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది.దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. 131 మంది గాయపడ్డారు. ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబర్ 13న తీర్పు చెప్పింది. ఐదుగురు ముద్దాయిలు ఈ తీర్పును రద్దు చేయాలని హైకోర్టులో అప్పీలు చేశారు. ఇటీవల విచారణ పూర్తి చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు చెప్పింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

## మోదీ ప్రభుత్వంలో దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యం

గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు.

## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు



సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటు-లోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

## జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా?

### హైకోర్టు తీర్పును స్వాగతించిన రాజాసింగ్

హైదరాబాద్ : దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్ష విధించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో 12 ఏళ్ల తరువాత తీర్పు రావడం సంతోషకరమన్నారు. ఎన్ఐఏ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ బాంబ్ బ్లాస్ట్ కేసులో చనిపోయిన వారంతా పేద ప్రజలని తెలిపారు. ఒక మతానికి చెందిన వారంతా ఈ బ్లాస్ట్‌లకు పాల్పడ్డారని మండిపడ్డారు. చనిపోయిన వారిలో అన్ని మతాల వారు ఉన్నారన్నారు. జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా అని ప్రశ్నించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న యాసిన్ బాత్కాల్ ఇంకా దొరక లేదన్నారు. ఉరిశిక్ష కాకుండా ప్రజా కోర్ట్‌లో ఎన్‌కౌంటర్ చేయాలని ఎన్ఐఏ వారిని కోరుతున్నానని.. ఈ మేరకు వారు అనుమతి తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

## పేలుళ్ల కేసులో ఎన్ఐఏ ప్రత్యేక కృషి

### తీర్పును స్వాగతించిన ప్రత్యేక లాయర్

హైదరాబాద్ : హైకోర్టు తీర్పుపై ఎన్ఐఏ స్పెషల్ పీపీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ కేసులో ఐదు మంది నిందితులను దోషులుగా గుర్తిస్తూ ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష విధించిందని తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించిందన్నారు. కేసులో 150 మంది సాక్షులను న్యాయస్థానంలో స్టేట్‌మెంట్లు- ఇప్పించామని.. ఇందులో -టె-క్నికల్ ఎవిడెన్స్ , సాక్షుల స్టేట్‌మంట్‌లను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీంతో ఐదు మందికి ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష ఖరారు చేసిందన్నారు. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల ఘటనలో దాదాపు 17 మంది మృతి చెందగా.. 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ కేసుపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ఎన్ఐఏ... 2016లో ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధించింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఐదుగురిని దోషులుగా గుర్తిస్తూ ఉరిశిక్ష విధించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై నిందితులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడానికి 90 రోజులు ఉంటుందని.. ఈ 90 రోజుల్లో అప్పీల్‌కు వెళ్ళక పోతే డెత్ సెంటెన్స్‌ను అమలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ పాకిస్థాన్‌లో తలదాచు కున్నాడని తెలిపారు. శత్రుదేశం పాకిస్థాన్‌లో ఉండడం వలన రియాజ్ భత్కల్‌ను పట్టుకోవడం కష్టం అవుతోందన్నారు. ఎన్ఐఏ సమర్థవంతంగా విచారణ చేసి ఆధారాలు న్యాయస్థానం ముందు పెట్టామన్నారు. నిందితులు దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కంటే ముందే హయత్ నగర్‌లో ట్రయల్ బ్లాస్ట్ చేశారని తెలిపారు. తమ వాదనలకు ఏకీభవించి ఐదు మంది దోషులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు.

# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి

### కేటీఆర్.. డ్రామాలు ఆపు..!

ఆరు గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలు ఆడుతున్నారు కేటీఆర్. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తుంటే.. పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు చిత్తుగా ఓడించినా వారిలో మార్పు రాకపోగా బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్దఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారు. విచారణకు సిద్ధమా? హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనమైన ప్రధాని నరేంద్రమోదీ సర్కార్. అవినీతిపరులు, భూ దోపిడీదారులపై ఉక్కుపాదం మోపే మోదీ పాలన కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్‌సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సీబీఐ విచారణ కోరే దమ్ముందా?" అంటూ సవాల్ చేశారు.

## బీజేపీ రేవంత్ మధ్య రహస్య బంధం

నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఎలా... నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. నీటి సమస్యల పరిష్కారంలో విఫలం.. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. 1200 ఎకరాల్లో వరంగల్ సభ... 1200ఎకరాల్లో వరంగల్ బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ 25వ ఏడాదిలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈ ఏడాది మొత్తం బీఆర్ఎస్ నేతలకు సంబురాలే అని చెప్పారు. వరంగల్ సభ పర్మిషన్ కోసం వరంగల్ ఏసీపీని అడిగామని... తెలంగాణ డీజీపీతో నిన్న మాట్లాడానని తెలిపారు. మూడు వేల బస్సుల కోసం ఆర్టీసీని అడిగామని చెప్పారు. ఆదివారం సభ కాబట్టి ఎవరికి ఏలాంటి ఇబ్బంది ఉండదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ దిశానిర్దేశం.. అన్ని జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చర్చించారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి దిశానిర్దేశం చేశారని అన్నారు. తమ పార్టీ చరిత్రలో వరంగల్‌ది అతి పెద్ద సమావేశం అవుతుందని తెలిపారు. మే నెలలో డిజిటల్ మెంబెర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. 2025 అక్టోబర్‌లో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని అన్నారు. మే నెల నుంచి అక్టోబర్ వరకు పార్టీ మెంబెర్ షిప్, కమిటీలపై దృష్టి పెడతామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జూన్ జూలైలో లోకల్ బాడీ ఎన్నికలు ఉండవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు.

## జాతీయ హీరోలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ 'పక్కా కుట్ర

అహ్మదాబాద్ : బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ ఆయన వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని కూడా ఆరోపించారు. 'మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోంది' అని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయి' అని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. ఆయన ఏదైనా సలహా తీసుకోవలసి వస్తే స్వయంగా పటేల్‌జీ ఇంటికి వెళు తుండేవారు. పటేల్‌జీ సౌకర్యార్థం సిడబ్ల్యుసి సమావేశాలను ఆయన నివాసంలో నిర్వహించారు' అని ఖర్గే తెలియజేశారు. పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావాలకు విరుద్ధమైనదని, ఆయన ఆ సంస్థను నిషేధించారు కూడా అని ఖర్గే స్పష్టం చేశారు. 'ఇప్పుడు ఆ సంస్థ వ్యక్తులు సర్దార్ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం' అని ఖర్గే పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదు' అని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించింది. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాది లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారు' అని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.

## భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

జనగామ : భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

## ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు

తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా తీశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహా ఈ ఘటనపై స్పందించిన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతాను. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారు. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు.

## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

### టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి

న్యూఢిల్లీ : మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక పక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

## దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు

### ప్రముఖ ఆర్థికవేత్తల విమర్శలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్వ్రవ్యోల్బణం, ఆర్థిక లోటు-, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఇందుకోసం కాదు ఆయనకు ఓటేసిందని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు.

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ పక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

### స్లాట్ రిజిస్ట్రేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు

### తొలిదశలో 22 కార్యాలయాల్లో 10 నుంచి అమలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స:ుగషసశష:ష:శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

## గ్యాస్ ధరలతో అదనపు భారం

### పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం

హైదరాబాద్ : పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

## దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

### బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం

### పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి

### ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్



హైదరాబాద్ : దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్ : తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు

### అధికారులకు కాలెక్టర్ సూచన

విజయవాడ : ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరం గా గుర్తించిన నేపథ్యంలో వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే ఇతివృత్తంతో ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందని.. సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశు సంవర్థక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పోషిస్తున్న పాత్ర, సహకార ఉద్యమం ప్రాధాన్యత, సహకార సంఘాల ప్రయోజనాలు తదితరాలను తెలియజెప్పేలా సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు పరపతితో పాటు- వివిధ అవసరాలను తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) పోషిస్తున్న పాత్రపై హైస్కూల్ స్థాయిలో వ్యాస రచన పోటీ-లు నిర్వహించాలన్నారు. డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ??? 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి రంగంలోనూ 15 శాతం నిలకడైన వృద్ధి సాధనలో సహకార సంఘాలు, సహకార సంస్థల పాత్రపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎలాంటి లోటు-పాట్లకు తావులేకుండా కాగిత రహిత సేవలు అందించే లక్ష్యంతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ జరుగుతోందని.. జిల్లాలోని 131 పీఏసీఎస్‌లలో 99 పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ ఇప్పటికే పూర్తయినందున.. మిగిలిన వాటిని రెండు మూడు రోజుల్లో కంప్యూటరీకరించి, వాటిద్వారా కూడా ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా 1,30,558 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల్లో 79.87 శాతం మేర ఈ-కేవైసీ పూర్తయిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా నడుస్తున్న నాలుగు పెట్రోల్ బంక్‌లు, అయిదు పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాల కార్యకలాపాల్లో పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వీటి అభివృద్ధికి కలెక్టర్ లక్ష్మిాశ మార్గనిర్దేశర చేశారు. ?సమావేశంలో జిల్లా సహకార అధికారి, డీసీడీసీ సభ్య కన్వీనర్ డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, జెడ్‌పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, కేడీసీసీబీ లిమి-టె-డ్ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సీహెచ్ అన్వేష్, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టోల్ చెల్లించమన్నందుకు దాడి

రంగారెడ్డి : టోల్ చెల్లించమన్నదుకు ఉద్యోగిపై దాడి చేశారు. టోల్‌ప్లాజా వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై ఓ వాహనదారుడు దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం జరిగింది. టోల్ ఛార్జీ చెల్లించాలని కోరిన తనపై.. వాహనదారుడు దాడికి పాల్పడినట్టు టోల్ ఉద్యోగి తెలిపారు. వాహనదారుడు తనను కాలర్ పట్టుకుని లాక్కెళ్లినట్టు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దాడి ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాహనదారుడిని రాజేంద్రనగర్ కిస్మత్‌పూర్‌కు చెందిన సంతోష్ గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడు ప్రస్తుతం శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సంపాదకీయం

## న్యాయస్థానాలపైనే ‘చెత్త’ పలుకులా?

ఏ ఎండకా గొడుగు పట్టడంలో సిద్ధహస్తుడనని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ (ఆర్కే) మరోసారి రుజువు చేసుకున్నారు. చేతిలో ఒక పత్రిక, టీవీ చానెల్ ఉండటంతో తనొక రాజ్యాంగేతర శక్తిగా భావించుకుంటూ.. తన వర్గానికి అనుకూలమైన పరిణామాలైతే ఒకలాగా, గిట్టనివారి విషయంలో చాలా తేడాగా వండి వార్చడం ఆర్కేకు పరిపాటిగా మారింది. తన పత్రిక, టీవీ చానెళ్లలో ప్రతీ వారం రాసే కొ(చె)త్తపలుకును నిశితంగా గమనిస్తే ఆర్కే అసలు స్వరూపం ఇట్టే బట్టబయలవుతుంది. తాజాగా హైదరాబాదు హెచ్.సి.యూలో 400 ఎకరాల భూ వివాదానికి సంబంధించిన కేసులో తెలంగాణ సీఎస్ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలను బేఖాతరు చేస్తే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ పరిణామంతో రేవంత్ సర్కార్ పూర్తిగా ఆత్మరక్షణలో పడింది. సుప్రీం తీర్పుతో తదుపరి ఏమి చేయాలో అర్థం గాక సీఎం రేవంత్ అయోమయంలో పడ్డారు. సుప్రీం న్యాయమూర్తులు విచారణలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎలా ఫీలయ్యారో తెలియదు కానీ, సీఎంకు స్వయంప్రకటిత రాజగురువుగా ఫీలయ్యే ఆంధ్రజ్యోతి ఆర్కే మాత్రం బాగా హర్ట్ అయ్యారు. ఎంతగా అంటే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పుపై బహిరంగంగా అక్కసు వెళ్లగక్కేటంతగా. ఆర్కేను న్యాయమూర్తుల కామెంట్స్ అంతగా డిస్టర్బ్ చేసినట్లున్నాయి. ఈ వ్యాఖ్యలను ఉటంకిస్తూ ఆదివారం నాటి (ఏప్రిల్ 06, 2025) ఆర్కే కొత్తపలుకులో చేసిన వ్యాఖ్యలు ఆయనలోని నిస్పృహకు పరాకాష్టగా కనిపిస్తున్నాయి. ‘కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చట్టాలను మాత్రమే సమీక్షించాలా? లేదా వ్యక్తిగత అభిప్రాయాలను కూడా జోడించవచ్చా? అన్నదానిపై కూడా న్యాయ నిపుణులలో కొంతకాలంగా చర్చ జరుగుతోంది. కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు తుది తీర్పు లేదా ఆదేశాలలో భాగం కావడం లేదు. అయినప్పటికీ, మీడియాలో వాటికి విశేష ప్రచారం లభిస్తుండటంతో సామాన్య ప్రజానీకం ప్రభావితం అవుతున్నారు. సదరు వ్యాఖ్యలను తీర్పులలో భాగంగానే చూస్తున్నారు. ఈ పరిణామం న్యాయ వ్యవస్థ విశిష్టతకు నష్టం చేస్తుందన్న అభిప్రాయం బలంగా ఉంది’ ఇవీ తాజాగా ఆర్కే తన కాలమ్‌లో పలికిన చెత్త పలుకులు. ఈ సందర్భంగా ఇదే ఆర్కే తన ఆంధ్రజ్యోతి పత్రికలోనూ, ఏబీఎన్ ఛానల్‌లోనూ గతంలో జగన్ ప్రభుత్వంపై ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలపై పెద్దపెద్ద హెడ్డింగులు పెట్టి, వార్తలు రాసిన విషయాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. అమరావతి నుంచి రాజధానిని మార్చాలనుకోవడం మతిలేని చర్య అంటూ గతంలో హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలను ఆంధ్రజ్యోతి బాగా హైలైట్ చేసింది. ఈ ఒక్క కేసులోనే కాకుండా పలు సందర్భాలలో జగన్ ప్రభుత్వాన్ని తప్పుబడుతూ హైకోర్టు న్యాయమూర్తులు చేసిన కామెంట్స్‌ను ఉటంకిస్తూ, ఆంధ్రజ్యోతిలో 3 మొట్టికాయలు, 6 తలంట్లు అనే హెడ్డింగ్ పెట్టి.. పెద్ద కథనాన్ని రాయించి రాధాకృష్ణ తెగ సంబరపడి పోయారు. ఆ రోజు ఆర్కేకు న్యాయమూర్తుల కామెంట్స్ భగవద్గీతలా వినిపించాయి. ఇప్పుడు రేవంత్ సర్కారును తప్పుబడితే మాత్రం అవి అనుచిత, అసందర్భ వ్యాఖ్యలన్నమాట. ఆర్కే జర్నలిజాన్ని చూస్తే.. ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందేమో. ఈ చెత్త పలుకులో మరో విడ్డూరమైన వాదన ఏమిటంటే.. జగన్ సీఎంగా ఉన్నప్పుడు తన నివాసం కోసం రుషికొండను తొలిచేసి, పర్యావరణ నిబంధనలను కాలరాసినపుడు సుప్రీంకోర్టు దానిపై ఓ కమిటీని నియమించి వదిలేసిందని, హెచ్.సి.యూ భూముల కేసులో మాత్రం తెలంగాణ చీఫ్ సెక్రటరీకి ఎందుకు వార్నింగ్ ఇచ్చిందో అర్థం కావడం లేదని రాధాకృష్ణ మథనపడుతున్నారు. అంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విచారణ సందర్భంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయాలో ఆర్కేని అడిగి, నేర్చుకోవాలన్నమాట. ఇలాగే వదిలేస్తే, రాధాకృష్ణ తన చెత్త పలుకుల ముసుగులో సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఉండాలో కూడా చెబుతారేమో. గతంలో ఓ సందర్భంలో మీడియా నియంత్రణపై హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసినప్పుడు ఆంధ్రజ్యోతి కథనం ద్వారా ఆర్కే తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలోని ప్రతీ వ్యవస్థ తన పరిధిని, లక్ష్మణ రేఖను దాటకపోవడం శ్రేయస్కరమని ఆ కథనంలో రాధాకృష్ణ కర్తవ్యబోధ చేశారు. మరి అదే లాజిక్ ఇప్పుడు ఆర్కేకి కూడా వర్తిస్తుంది కదా! అయినా గతంలో జడ్జీలు ఎందుకు ఇలాంటి ఆదేశాలిచ్చారు.. ఇప్పుడు వారి ఉత్తర్వులు మరోలా ఎందుకు ఉన్నాయంటూ న్యాయ వ్యవస్థను ప్రశ్నించే అధికారం ఆర్కేకు ఎవరిచ్చారు? కింది కోర్టు నుంచి పైకోర్టుకు అప్పీలుకు వెళ్ళినప్పుడు గానీ, జడ్జిలు మరే కారణం వల్లగానీ సందర్భాన్ని బట్టి న్యాయమూర్తుల ఉత్తర్వులలో మార్పు ఉండవచ్చు. అంతమాత్రం చేత తనకు అనుకూలమైన రేవంత్ రెడ్డి వంటి వ్యక్తులకు ప్రతికూలమైన ఆదేశాలిస్తే.. వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నిబద్ధతపై అనుమానాలు సృష్టించే రీతిలో రాధాకృష్ణ చెత్తపలుకులు’ వండి వార్చడం ఏమిటి? ఇది ఆయనకు అలవాటైనట్టు కనిపిస్తున్నది. (కొ)చెత్త పలుకులో రాసిన ఓ లైన్‌లో ‘తా ను చేస్తే శృంగారం%ొ% ఎదుటివారు చేస్తే వ్యభిచారం అనేవిధంగా తెలంగాణలో ప్రతిపక్షాల వైఖరి ఉంద’ని ఆర్కే తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. తాజాగా రాధాకృష్ణ విశ్లేషణను చదివితే, ఆయన రాస్తున్న తీరు శృంగారమా లేక రేవంత్ సర్కారు తప్పు చేస్తున్నా, అడ్డగోలుగా సమర్థించడాన్ని వ్యభిచారం కింద పరిగణించాలో స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఆర్కేదే.

# రాహుల్ మౌనానికి కారణాలు?



తెలంగాణ పరిణామాలు, ఘటనల పట్ల కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ స్పందించాలనే మాటలు వేర్వేరు వైపుల నుంచి కొన్ని నెలలుగా వినవస్తున్నాయి. కానీ ఆయన నుంచి ఎటువంటి కదలికలు కన్పించటం లేదు. అందుకు కారణాలు ఏమై ఉంటాయని ఆలోచించగా ప్రధానమైనవి మూడు కనిపిస్తున్నాయి. ఒకటి, తమకు ఇక్కడ కావలసింది అధికారమే తప్ప ప్రజల బాగోగులు కాదు. రెండు, ఏ జోక్యం చేసుకున్నా పార్టీలో బలమైన వర్గాలు చెదిరిపోయి తమ పార్టీ ప్రభుత్వానికి ముప్పు రాగలదేమోననే భయం. మూడు, మౌలికమైన స్థాయిలో తన అసమర్థత. ఇటువంటివి లేనట్లయితే ఆయన జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తన పరిపాలనను చక్కదిద్దేందుకు ఎప్పుడో పూనుకోవలసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచింది. ఒకవైపు పరిపాలన అస్తవ్యస్తంగా మారుతూ ప్రజల్లో అసంతృప్తి తలెత్తటం, మరొకవైపు ముఖ్యమంత్రి వ్యక్తిగత వ్యవహారణపై విమర్శలు రావటం నాలుగైదు నెలలు గడిచేసరికి కనిపించసాగాయి. ప్రతిపక్షాలను పక్కన ఉంచుదాం. కేవలం వాటిని విస్మరించినట్లయితే రాహుల్‌గాంధీని అంతగా అనవలసింది ఉండదు. ప్రతిపక్షాలు ఎప్పుడూ అంతే లెమ్మని తోసివేసే వీలు ఆయనకు ఉంటుంది. కాని జరుగుతూ వచ్చింది అది కాదు. వాస్తవానికి ప్రతిపక్షాలు వెంటనే విమర్శలు చేసినట్టయితే, కొత్త ప్రభుత్వాన్ని కాస్త కుదురుకోనివ్వరా అనే మాట ప్రజల నుంచి రాగలదు గనుకనే అవి తగినంతకాలం చెదురుమదురుగా తప్ప విమర్శలు చేయలేదు. ప్రజలకు కూడా అది ఇంకా వేచి చూసే దశగానే గడిచింది. ఆ కాలమంతా ఎవరూ రాహుల్‌గాంధీ ఎక్కడనే ప్రశ్నలు వేయలేదు కూడా. ఆ తర్వాత పరిస్థితి మారటం మొదలైంది. రేవంత్ రెడ్డి మాటల తీరు సరేసరి కాగా, అంతకన్న ముందుగా ప్రజలు మాట్లాడటం మొదలైంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకాకపోవటం గురించి. అవి వారి నిత్య జీవిత సమస్యలు గనుక. వాటిని నమ్మినందువల్లనే కాంగ్రెస్‌కు ఓటు వేశారు గనుక. హామీలు సాధారణమైనవి కావు. వాటిని ఎప్పుడూ ఏ పార్టీ చేయనివిధంగా బాండ్ పేపర్లపై సంతకాలు చేసి ఇంటింటికి తిరిగి పంచారు. ఆ ప్రకటనలు స్థానిక నాయకులు గాక సాక్షాత్తూ నెహ్రూ-గాంధీ వంశానికి చెందిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలు తెలంగాణలో పర్యటించి సభలలో పాల్గొంటూ డిక్లరేషన్ల రూపంలో, మ్యానిఫెస్టో రూపంలో, బాండ్ల రూపంలో చేశారు. హామీల అమలుకు నిర్దిష్టమైన గడువులు విధించారు. వాటి అమలు బాధ్యత స్వయంగా తమదన్నారు. ఆ విషయంలో తాము ఢిల్లీలో తెలంగాణ ప్రజల ప్రతినిధుల వలె వ్యవహరించగలమన్నారు. అది, ప్రజలకు ఇన్నిన్ని నమ్మబలికిన రాహుల్‌గాంధీ, ఈ విషయాలపై ప్రజల నుంచి నిరంతరం ఫిర్యాదులు, విమర్శలు వస్తున్నా, ఇటువైపు ఒక్కటంటే ఒక్కసారైనా మొహం చూపకపోవటం. వాస్తవానికి ప్రజలతో నమ్మబలికింది మొత్తం కుటుంబం కలిసికట్టుగా అయినందున వారంతా ఇటురావటం ప్రజల పట్ల రాజకీయ బాధ్యతే గాక నైతిక బాధ్యత కూడా. కనీసం రాహుల్‌గాంధీ అయినా ఆ పని చేయాలి. ఒక్కసారి కాదు, తరచుగా. అయినప్పటికీ ఒక్కసారైనా ఆ పని చేయలేదు. ఇక్కడ హామీలు అమలు కాకపోవటం విషయంలోనే కాదు. మూసీ జేసీబీలు, గిరిజనుల భూముల ఆక్రమణలు, వారిపై అర్ధరాత్రి దాడులు, రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగుల ఆందోళనల నుంచి మొదలుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వందలాది ఎకరాల అర్ధరాత్రి విధ్వంసం, వన్యప్రాణులపై హింస వరకు తరచు చోటుచేసుకుంటూ వస్తున్న అనేక సందర్భాల్లో కూడా రాహుల్ ఎక్కడ అనే ప్రశ్నలు వినరావటం ఎక్కువవుతున్నది. ఈ మాట మొదట ప్రతిపక్షాల నుంచి రాగా, తర్వాత వివిధ ప్రజా వర్గాల నుంచి అంతకుమించి వస్తున్నది. అయినప్పటికీ రాహుల్‌గాంధీ ఇటు రాకపోవటం సరి కదా, కనీసం ఢిల్లీ నుంచి ఒకమాటైనా పల్లెత్తి అనటం లేదు. ప్రజలు మంచివారు, అల్ప సంతోషులు. రాహుల్ ఇక్కడకు రావటం వల్ల సమస్యలు తీరకపోయినా, తీరేటట్లు చూస్తానని మాట్లాడిపోతే నెమ్మదిస్తారు. అట్లా రానప్పుడు కనీసం రానైనా లేదని నొచ్చుకుంటారు. నిరసనభావం పెరుగుతుంది. ఆ నిరసన రాష్ట్ర నాయకత్వానికి పరిమితమయ్యే బదులు గాంధీ కుటుంబానికి విస్తరిస్తుంది. ఇప్పుడది జరుగుతున్నది. ఎన్నికల సమయంలో ఆ కుటుంబానికి చెందిన తల్లీ పిల్లలంతా వచ్చినప్పుడు ప్రజలకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గుర్తుకువచ్చి కొంత మురిశారు కూడా. తర్వాత ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచే కొద్దీ ఆ మురిపెం, నమ్మకం నిరసనగా మారుతున్నాయి. రాష్ట్ర నాయకత్వంతో పాటు అధిష్ఠానం పట్ల కూడా నిరసన కలిగితే ఇక మిగిలేదేమున్నది. దీనంతటికీ రేవంత్ రెడ్డి అసభ్యకరమైన మాటలు తోడవుతున్నాయి. అందుగురించి నగరాల నుంచి గ్రామాల వరకు, ఉన్నతవర్గాల నుంచి సాధారణ ప్రజల దాకా ఆయనను విమర్శించనివారు కనిపించటం లేదు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ముఖ్యమంత్రి వ్యక్తిగత లోటుపాట్లతో పాటు స్వయంగా తమపై వస్తున్న విమర్శల గురించి సోనియా, రాహుల్, ప్రియాంకలకు తెలియదా? అట్లా ఎంతమాత్రం అనుకోలేము. వారికి సమాచారాలు ఎప్పటికప్పుడు వేర్వేరు మార్గాలలో తెలుస్తూనే ఉంటాయి. పైగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పర్యవేక్షణకు ఒకరిని ఏఐసీసీ నుంచి ప్రత్యేకంగా నియమిస్తారన్నది తెలిసిందే. కర్ణాటకలోనూ ఇవే భయాలు, వదంతులు ఉన్నందునే గాంధీ కుటుంబం అక్కడ ఎన్నెన్ని జరుగుతున్నా అటుపోవడం లేదు, పరిస్థితులను చక్కబెట్టడం లేదు. మూడు, దేశమంతటా ఎప్పటినుంచో ప్రసిద్ధి చెందిన రాహుల్ గాంధీ అసమర్థత. 2004లో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన ఆయన, అంత గొప్ప సుదీర్ఘ నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చి కూడా, ఈ 21 సంవత్సరాల కాలంలో కుటుంబ నేపథ్యాన్ని బట్టి హోదాలు అనుభవించటం మినహా తన శక్తి సామర్థ్యాలను ఎప్పుడూ నిరూపించుకోలేదు. అందుకే ఒక దశలో తనను తప్పించి ప్రియాంకను ముందుకు తేవాలనే ఆలోచనలు ఆ పార్టీలోనే సాగాయి. ప్రియాంక సామర్థ్యం మాత్రం ఏమిటన్నది వేరే చర్చ. కానీ, రాహుల్ గురించి అటువంటి అభిప్రాయం ఏర్పడటమన్నది గమనించవలసిన విషయం. ఏవైనా కలసివచ్చినప్పుడో, ఇతర పార్టీలతో పొత్తు కారణంగానో ఆయన సాధించిన విజయాలే అన్నీ. ఆ వివరాలలోకి ప్రస్తుతం వెళ్లనక్కరలేదు గాని, విషయమేమంటే, తనకెవరో ఇచ్చిన ‘పప్పు’ బిరుదు పూర్తిగా అర్థవంతమైనదే. ఈ విధమైన కారణాలు రాహుల్‌గాంధీని బలంగా నిలువరిస్తున్నప్పుడు, ఆయన తెలంగాణ ప్రజలకు ఎందువల్ల మొహం చూపటం లేదన్న సందేహానికి బహుశా ఆస్కారమే లేదు. తను అటువంటి సాహసం చేస్తేనే ఆశ్చర్యపోవలసి వస్తుంది. నెహ్రూ-గాంధీ వంశంలో ఆయన ఐదవతరం నాయకుడు. ఆ మొత్తం వంశ చరిత్రను ఎవరైనా రాసినట్లయితే, అందరిలోకి అతి బలహీనునిగా, అత్యంత అసమర్థునిగా తన పేరు నమోదవుతుంది. కేవలం పాదయాత్రలు, లోక్‌సభ డ్రామాలు ఎవరినీ సమర్థులుగా చేయవు. కనుక తెలంగాణ ప్రజలు ఆయనవైపు చూడటమన్నదే వృథా ప్రయాస.

## బీజేపీలో చేరిన భారత మాజీ క్రికెటర్..

భారత మాజీ క్రికెటర్ కేదార్ జాదవ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మహారాష్ట్ర కు చెందిన ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే సమక్షంలో జాదవ్ కాషాయం కండువా కప్పుకున్నారు. ముంబై లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కేదార్ జాదవ్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ఎక్కువ కాలం కొనసాగలేదు. అతను దేశం తరపున 73 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. రెండు సెంచరీలు, ఆరు అర్ధసెంచరీలతో మొత్తం 1389 పరుగులు చేశాడు. జాదవ్ తన వన్డే కెరీర్‌లో 52 ఇన్నింగ్స్‌లలో 141 ఫోర్లు, 24 సిక్సర్లు బాదాడు. 2014 నవంబర్ 16న శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లో జాదవ్ 24 బంతుల్లో మూడు ఫోర్లతో 20 పరుగులు చేశాడు. కేదార్ జాదవ్ ఐపీఎల్‌లో కూడా 95 మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 81 ఇన్నింగ్స్‌లో నాలుగు అర్ధ సెంచరీల కొట్టాడు. మొత్తం 1208 పరుగులు చేశాడు. అందులో జాదవ్ బెస్ట్ స్కోర్ 69 పరుగులు. జాదవ్ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.




## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు.. అత్యవసరంగా ల్యాండింగ్

విమానాల్లో బాంబులు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌లు, ఈ మెయిల్‌లు, లేఖల ద్వారా బెదిరించడం అనేది ఇప్పుడు నిత్యకృత్యంగా మారిపోయింది. తాజాగా రాజస్థాన్ రాజధాని జైపూర్ నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబై కి వెళ్తున్న ఇండిగో విమానానికి కూడా అలాంటి బాంబు బెదిరింపు అనుభవమే ఎదురైంది. జైపూర్ నుంచి ముంబైకి బయలుదేరిన 6%జు% 5324 నెంబర్ ఇండిగో విమానం టాయిలెట్స్‌లో లభ్యమైన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది. విమానంలో బాంబు పెట్టామని ఆ లేఖలో రాసి ఉంది. అయితే విమానం అప్పటికే ముంబైకి సమీపించడంతో ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ విమానంలోని 225 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించారు.




## విశ్వాసం గొప్పదనం

‘గురువే పరమ ధర్మం. గురువే పరాగతి%ొ% ఎవరికి దేవుడిపై, గురువుపై సమానమైన భక్తి ఉంటుందో అతను పరబ్రహ్మను పొందగలడు’ అని పై శ్లోక భావం. దీనిని బలపరిచే కథ ఇది. ధ్వజదత్తుడు అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. అతను దారిద్ర్యంతో బాధపడుతూ నైమిశారణ్యంలోని పుష్కర మహాముని దగ్గరికి వెళ్లి సాష్టాంగపడ్డాడు. ఆ బ్రాహ్మణుడికి ముని హనుమత్ మంత్రాన్ని ఉపదేశించాడు. ధ్వజదత్తుడు రాత్రింబవళ్లు ఆ మంత్రజపం చేశాడు. గురువుపై విశ్వాసం లేక మంత్రసిద్ధి కాలేదు. కొన్నాళ్లకు వ్యాధిపీడితుడైన గాలుడనే వేటగాడు ధ్వజదత్తుడిని కలుసుకున్నాడు. తన బాధలు ఆయనతో చెప్పుకొన్నాడు. అప్పుడు ధ్వజదత్తుడు ‘దైవం లేదు. మంత్రం లేదు. పుష్కరుడి నుంచి మాత్రం మంత్రం స్వీకరించకు’ అన్నాడు. గాలుడు ఉత్సుకతతో పుష్కర మహర్షి దగ్గరికి వెళ్లి పరిచర్య చేశాడు. అతనిపై సందేహంతో మహర్షి ధ్యానించగా హనుమంతుడు ప్రత్యక్షమయ్యాడు. ‘గురుభక్తి ఉంటే సరి. ఉపదేశించవచ్చు’ అని ఆజ్ఞ ఇచ్చాడు ఆంజనేయుడు. మంత్రోపదేశానికి ముందు గాలుడిని పుణ్యతీర్థంలో స్నానం చేసి రమ్మన్నాడు పుష్కర ముని. అప్పుడు గాలుడు ‘మీ పాద జలమే పుణ్యతీర్థం’ అన్నాడు. గురువు హనుమంతుడిని ధ్యానించి తన పాదజలాన్ని అతనిపై చల్లి ద్వాదశాక్షర మంత్రోపదేశం చేశాడు. గురు సమీపంలోనే గాలుడు 108 సార్లు జపం చేయగానే సిద్ధి లభించింది. భూత భవిష్యత్తులను దర్శించగలిగాడు. గాలుడు ఇంటికి వెళుతూ ధ్వజదత్తుడిని చూశాడు. కానీ, అతను గురునింద చేస్తాడన్న భయంతో మరోదారి ఎంచుకున్నాడు. అది గమనించిన ధ్వజదత్తుడు గాలుడికి అడ్డువచ్చి, అతనిలో అపూర్వ తేజస్సు చూసి అబ్బురపడ్డాడు. వెంటనే పుష్కరుడి దగ్గరికి వెళ్లి ‘గాలుడికి ఎలా సిద్ధి కలిగింది? నాకు ఎందుకు కాలేదు?’ అని నిలదీశాడు. అప్పుడు పుష్కరుడు ‘నీకు దైవంపైనే గాని గురువుపట్ల నమ్మకం లేనందుకు’ అన్నాడు. ధ్వజదత్తుడు పశ్చాత్తాపంతో పుణ్య నదీ తీరానికి వెళ్లి గురువు, దైవంపై సమాన విశ్వాసాన్ని దృఢతరం చేసి 108 సార్లు జపం చేయగానే అతనికి సిద్ధి కలిగింది.



ఆధ్యాత్మికం

## ప్రకృతి విధ్వంసానికి నష్టపోయిన అరటి తోట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకొన్న బాధిత రైతులు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్) :** వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్ , పిట్టల పిట్టల నారాయణకు చెందిన పాలంపేట రోడ్ లోనే కొగ్గాని కుంట పక్కన గల పొలంలో మూడు ఎకరాలు అరటి తోట సాగు చేస్తున్నారు నిన్న వచ్చిన సుడి గాలి విధ్వంసానికి ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు అరటి తోట పూర్తిగా కుప్పకూలిపోవడం జరిగింది చేతికొచ్చిన పంట నష్టపోవడంతో బాధిత రైతులు పిట్టల నారాయణ పిట్టల సురేష్ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు మంత్రి సీతక్క కరుణించి ఆదుకొని మూడు ఎకరాలకు గాను ఆరు లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు మంత్రి సీతక్కను వేడుకుంటున్నారు హార్టికల్చర్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు కుప్పకూలిపోయిన అరటి తోటను సందర్శించి తగు రిపోర్టు పంపగలరని వేడుకుంటున్నాము

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రామకృష్ణ




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్) :** మంగపేట మండలం తిమ్మాపురం గ్రామంకు చెందిన పోలబోయిన రమాదేవి అనే డెలివరీ పేషంట్‌కు అత్యవసరం ఎ పాజిటివ్ రక్తం కావాలన్నా విషయం తెలుసుకున్న రామకృష్ణ వెంటనే ఏటూరునాగారం ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా గంపల శివ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానంఅని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంపల శివ,నరేష్,హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లాలో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాబి . వృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తడిచిన ప్రతి గింజ ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మండలాల వారికి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో పర్యటించి రైతులకు అండగా ఉండాలి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు

## ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను సందర్శించిన ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ డిఇ సునీత



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 (పీపుల్స్ న్యూస్):**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గల ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఇ సునీత సందర్శించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం లో బండిపై వెళ్లిన డి ఇ సునీత ముందు గా గ్రామస్తులతో మాట్లాడి తాగు నీటి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అదేవిదంగా తాగు నీటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టాలసిన ఏర్పాట్లను పరిశీంచారు. అనంతరం డి ఇ సునీత గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గోత్తి కోయ గుడాల్లో తాగు నీటి సమస్య ఉండకూడదనే ఉదేశ్యంతో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గోత్తి కోయ గుడాల్లో పర్యటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అందులో భాగంగానే తాము ఊట్ల తోగు గోత్తి కోయ గూడెం ను సందర్శించటం జరిగిందని అన్నారు. తాగు నీటి వసతి కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ ప్రవీణ్ ఉన్నారు.ద

## బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.అధిక ప్రొటీన్ ఆహారాలు బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్ బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు.ఖాళీ కడుపున బాదం తినడం ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్మం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు కలిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బుర్ర వెంకటేష్ గౌడ్**






**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్):**నిన్న సాయంత్రం అధిక ఈదురుగాలుల ద్వారా చిట్యాల మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అరటి తోట ,బొప్పాయి పంటలు నష్టపోయి రైతులను ఆదుకోవాలని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు రైతుల క్షేమం కోసం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని దీనిద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని భావించి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందని దాని ద్వారా ఎంతో మంది అధిక వర్షపాతం ద్వారా నష్టపోయి చాలా మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని గత ప్రభుత్వం ఏ విధంగా రైతులను మోసం చేసిందో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చేయాలని లేదంటే రైతులు నష్టపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడు తుంది అదేవిధంగా ఇప్పుడు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 5 లక్షల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతాపార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు .ఈ కార్యక్రమంలో కేంసారపు ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్):**విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు చిన్నారుల పరిస్థితి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. అమ్మ సంవత్సరం కిందే దూరం అయింది. ఇప్పుడు నాన్న చనిపోవడంతో అభం శుభం తెలియని ఆ ఇద్దరు చిన్నారులు అనాధలుగా మారారు. ఇది జగిత్యాల జిల్లా లోని ఎండపల్లి మండలం మారేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే బిటుకు వర్షిని, బిటుకు అశ్విత్ అనే ఇద్దరు పిల్లల పరిస్థితి. ఆపన్న హస్తం కోసం వాళ్లు ఎదురుచూస్తున్నారు. దయచేసి మీకు తోచిన సహాయం చేయండి అని వేడుకొంటూ ఆ అనాధ పిల్లలు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ మిత్రులు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 3500 రూపాయల ఆర్థిక సహాయం ఫోన్ పే ద్వారా వారు చదివే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం రమేష్ అకౌంట్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహమ్మద్ కరీం, పాశికంటి శైలజ శ్రీనివాస్, నాగరాజు వెనీశెట్టి, మాధవి, చిత్రా శివకుమార్,సాయి తేజస్విని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, పాల్గొనడం జరిగింది.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

**రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(పీపుల్స్ న్యూస్):**అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూసి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని,దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ మరో సంచలనం- దేశం వీడకపోతే రోజుకు వెయ్యి డాలర్ల ఫైన్..!



అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. అమెరికా ఫస్ట్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అందుకు తగ్గట్టుగానే దేశంలో నిరుద్యోగితకు కారణమవుతున్న వలసదారుల్ని తనిఖీలు, అరెస్టులతో బెంబేలెత్తిస్తున్నారు. సొంత ఖర్చుతో విదేశాలకు పంపేస్తున్నారు. ఇది చాలదన్నట్లుగా అన్ని అనుమతులతో అమెరికా వీసాలు, గ్రీన్ కార్డులు పొందిన వారిని సైతం తనిఖీలు చేస్తూ గతంలో అక్రమాలకు పాల్పడ్డారేమో గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పుడు వీటన్నింటికీ పరాకాష్టగా అమెరికా వీడకపోతే జరిమానాలు విధించేందుకు సిద్ధమవుతున్నారు. అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్.. ఈ ప్రక్రియను మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా అక్రమ వలసదారులపై తనిఖీలను మరింత ముమ్మరం చేయబోతున్నారు. అంతే కాదు అక్రమ వలసదారులుగా ఓసారి గుర్తించి దేశ బహిష్కరణ ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత దేశం వీడకపోతే రోజువారీగా జరిమానాలు విధించే దిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారు. వాషింగ్టన్ –రాయిటర్స్ వార్తా కథనాల ప్రకారం వలసదారులను దేశ బహిష్కరణ ఉత్తర్వులు ఇచ్చాక అమెరికాను విడిచి వెళ్లకపోతే రోజుకు 998 డాలర్ల వరకు జరిమానా విధించాలని, వారు చెల్లించకపోతే వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ట్రంప్ ప్రభుత్వం యోచిస్తోంది. 1996 నాటి చట్టం ప్రకారం ఈ జరిమానాలు విధించబోతున్నట్లు తెలుస్తోంది. దీనిని 2018లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి పదవీకాలంలో అమలు చేశారు. ఇప్పుడు మరోసారి ట్రంప్ ఆ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వలసదారులపై మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జరిమానాలు విధించే అవకాశం ఉన్నట్లు ట్రంప్ ప్రభుత్వంలో సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. జరిమానాలు చెల్లించని వలసదారుల ఆస్తిని స్వాధీనం చేసుకోవడాన్ని కూడా ట్రంప్ పరిపాలన సిద్ధమవుతోందని రాయిటర్స్ తెలిపింది. అమెరికాలో వలసదారులు గతంలో చట్టవిరుద్ధంగా సీబీపీ వన్ అని పిలువబడే మొబైల్ యాప్‌ను వాడారని, ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం దాన్ని సీబీపీ హోమ్‌గా రీబ్రాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు అమెరికా నుంచి వలసల బహిష్కరణ విషయంలో గతంలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలపై దాఖలైన కేసులపై వివిధ స్థానిక కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సుప్రీంకోర్టు ఇవాళ నిలిపేసింది. దీంతో వలసదారుల బహిష్కరణను తిరిగి ప్రారంభించడానికి ట్రంప్ సర్కార్ కు అనుమతి లభించింది. వలసల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కఠినమైన విధానానికి ఇది పాక్షిక విజయమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సుప్రీంకోర్టు నిర్ణయంతో వలసదారుల బహిష్కరణకు 1798 నాటి గ్రహాంతర శత్రువుల చట్టాన్ని ఉపయోగించడాన్ని కొనసాగించడానికి కూడా అనుమతి లభించింది.

# ఇదేమి వేలం బాబోయ్.. చైనాలో 100 టన్నుల మొసళ్ల విక్రయం!

సాధారణంగా జంతువులంటే కుక్కలు, పిల్లులు, ఆవులు, గేదెలు లాంటివి గుర్తుకొస్తాయి. వాటిని పెంచుకోవడం, అమ్మడం, కొనడం గురించి వింటాం. కానీ మొసళ్ళను కొనడం గురించి ఎప్పుడైనా విన్నారా? వినడానికి ఆశ్చర్యంగా, వింతగా ఉన్నా ఇది నిజం కాబోతోంది. చైనాలో వంద టన్నుల మొసళ్ళను వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నారు. అవును, మీరు విన్నది నిజమే! చైనాలోని షెంజెన్ కోర్టు ఏకంగా 100 టన్నుల సియామీస్ మొసళ్ళను వేలం వేస్తోంది.

**వేలం ఎప్పుడు, ఎలా?**

ఈ వేలం ప్రక్రియ మార్చి 10న ప్రారంభమై మే 9 వరకు కొనసాగుతుంది. వేలం ప్రారంభ ధర 4 మిలియన్ యువాన్లు (సుమారు రూ.4.7 కోట్లు). అయితే, ఇక్కడ ఒక ట్విస్ట్ ఉంది. మొసళ్ళను కొనుగోలు చేసిన వారు వాటిని స్వయంగా తీసుకెళ్లాలి. వాటి బరువు, రవాణా ఖర్చులు అన్నీ కొనుగోలుదారులే భరించాలి. మొసళ్ళను కొనాలంటే ప్రతి ఒక్కరికీ అవకాశం లేదు. మొసళ్ళను కృత్రిమంగా పెంచడానికి లైసెన్స్ ఉండాలి. వాటితో సురక్షితంగా పనిచేయడానికి ప్రత్యేకమైన సదుపాయాలు, రవాణా మార్గాలు కూడా ఉండాలి.

**ఎందుకీ వేలం?** గ్వాంగ్‌డాంగ్ హాంగ్‌యి క్రోకోడైల్ ఇండస్ట్రీ కంపెనీ 2005లో మో జున్‌రాంగ్ అనే వ్యక్తిచే స్థాపించబడింది. అతను ఒకప్పుడు "క్రోకోడైల్ గాడ్"గా పిలువబడేవాడు. కానీ అప్పులు తీర్చలేక పోవడంతో అతని ఆస్తులను కోర్టు వేలం వేస్తోంది. గతంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో కూడా వేలం వేయడానికి ప్రయత్నించారు. కానీ ఎక్కువ ధర కారణంగా ఎవరూ ముందుకు రాలేదు. అలీబాబా యొక్క జ్యుడీషియల్ వేలం సైట్‌లో ఈ ప్రయత్నాన్ని 4,000 మందికి పైగా చూశారు. కానీ ఇంతవరకు ఎవరూ బిడ్ వేయడానికి నమోదు చేసుకోలేదు. మొసళ్ళ పెంపకం ఒక ప్రమాదకరమైన వ్యాపారమా? చైనాలో మొసళ్ళను మాంసం, చర్మం, సౌందర్య సాధనాల కోసం పెంచుతారు. వీటిని వైన్, సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగిస్తారు. 2003 నుండి సియామీస్ మొసలిని చైనాలో వాణిజ్యపరంగా పెంచుతున్నారు.

నెటిజన్ల స్పందన: ఈ విషయంపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తే, మరికొందరు హాస్యోక్తులు విసురుతున్నారు. "ఇది చాలా భయానకంగా ఉంది. వీటిని ఎవరు కొంటారు?" అని ఒక నెటిజన్ ప్రశ్నించాడు. "ఇది



సాధారణ వ్యక్తికి కాదు.. దీని కోసం ఒక పెద్ద పరిశ్రమనే ఉండాలి," అని మరొకరు కామెంట్ చేశారు. గతంలో నవంబర్‌లో ఒక తుఫాను కారణంగా గ్వాంగ్‌డాంగ్‌లోని మావోమింగ్‌లో ఒక ఫామ్ నుండి 70 మొసళ్ళు తప్పించుకున్నాయి. అప్పుడు సోషల్ మీడియాలో మొసళ్ళు రహదారులపై తిరుగుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. ఏది ఏమైనా, మొసళ్ళను వేలం వేయడం అనేది ఒక వింత అనుభవం. దీనికి ఎవరైనా ముందుకు వస్తారో లేదో వేచి చూడాలి. ఒకవైపు భయం, మరోవైపు ఆసక్తికరమైన వ్యాపారం.. ఈ వేలం ఎలా ముగుస్తుందో చూడాలి!

# డైనోసర్ లను కూడా పుట్టిస్తారా

## జురాసిక్ పార్క్ నిజం అవ్వుతుందా



**హైదరాబాద్:**సుమారు 10 వేల సంవత్సరాల క్రితం భూమిపై నుంచి పూర్తిగా అంతరించిపోయిన 'డైర్ ఓల్ఫ్' జాతి తోడేళ్లను శాస్త్రవేత్తలు మళ్లీ సృష్టించారు. 'కలోసల్ బయోసైన్సెస్' అనే సంస్థకు చెందిన పరిశోధకులు 72 వేల సంవత్సరాల నాటి శిలాజాలం నుంచి సేకరించిన డీఎన్ఏ ఉపయోగించి మూడు డైర్ ఓల్ఫ్ కూనలను పుట్టించడంలో విజయం సాధించారు. ఈ విషయం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.డైర్ ఓల్ఫ్‌లు నేడు మనం చూస్తున్న సాధారణ తోడేళ్ల కంటే ఎన్నో రెట్లు పెద్దవిగా ఉండేవని, అంతేకాకుండా అవి చాలా క్రూరమైన స్వభావాన్ని కలిగి ఉండేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వాటి బలమైన దవడలు, పెద్ద శరీర పరిమాణం అప్పట్లో ఇతర జంతువులకు భయంకరమైన ముప్పుగా ఉండేవి.అయితే, అంతరించిపోయిన ఒక భయంకరమైన జంతువును మళ్లీ సృష్టించడం పట్ల పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటి పర్యావరణ వ్యవస్థలో ఈ కొత్త తోడేళ్లు ఎలా మనుగడ సాగిస్తాయో, ఇతర జంతువులపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అనే విషయాలపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఇది పర్యావరణ సమతుల్యతకు ప్రమాదం కలిగించవచ్చని వాదిస్తుంటే, మరికొందరు అంతరించిపోయిన జాతులను తిరిగి పుట్టించడం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చని అంటున్నారు. కొందరేమో డైనోసర్లను మళ్లీ పుట్టిస్తారా.. జురాసిక్ పార్క్ నిజం అవుతుందా అని ఈ వార్త తెలిసిన వాళ్లు కామెంట్స్ చేస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ, కలోసల్ బయోసైన్సెస్ పరిశోధకులు సాధించిన ఈ విజయం జీవశాస్త్రంలో ఒక మైలురాయిగా పరిగణించబడుతోంది. భవిష్యత్తులో మరిన్ని అంతరించిపోయిన జాతులను తిరిగి పుట్టించేందుకు ఇది మార్గం చూపవచ్చని భావిస్తున్నారు. కానీ, ఇలాంటి ప్రయత్నాలు చేసే ముందు పర్యావరణపరమైన చిక్కులను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# భయపెట్టిన హెలికాప్టర్.. కారులో వెళ్లిపోయిన జగన్



**సత్యాసాయి జిల్లా :**మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి భద్రతపై ఆ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మాజీ సీఎం భద్రతను తగ్గించేస్తోందని ఆరోపిస్తోంది. మంగళవారం సత్యాసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన జగన్ కు సరైన భద్రత కల్పించలేదని వైసీపీ విమర్శించింది. అరకొరగా పోలీసు బందోబస్తు కల్పించడంతో జనం తాకిడి ఎక్కువై జగన్ వచ్చిన హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయిందని వైసీపీ చెబుతోంది. దీంతో తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో కాకుండా రోడ్డు మార్గాన బెంగళూరు వెళ్లాల్సివచ్చిందని వైసీపీ తెలిపింది.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి భద్రతపై ప్రభుత్వం ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. రామగిరి పర్యటనకు వెళ్లిన జగన్ బందోబస్తుకు సరైన భద్రత కల్పించలేదని ఆ పార్టీ ఓ ప్రకటనలో ఆరోపించింది. హెలిప్యాడ్ వద్ద సరిపడా బందోబస్తు లేకపోవడం, జనం తాకిడి పెరిగి హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినడంపై వైసీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. మాజీ సీఎం జగన్ కు కనీస భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానికి లేదా? అంటూ ప్రశ్నిస్తోంది.రామగిరి పర్యటనలో చోటుచేసుకున్న ఘటన తర్వాత వైసీపీ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత లేకపోవడం వల్ల హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయాయి. వీఐపీ సెక్యూరిటీ దృష్ట్యా తాము హెలికాప్టర్ నడపలేమని పైలట్ చేతులెత్తేయడంతో మరో గత్యంతరం లేక మాజీ సీఎం జగన్ రోడ్డుమార్గంలో బెంగళూరు వెళ్లారంటూ ఆ ప్రకటనలో పేర్కొంది. గతంలో కూడా మాజీ సీఎం జగన్ బందోబస్తులో లోటుపాట్లు జరిగాయని తెలిపింది. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్య నేపథ్యంలో ఆ నియోజకవర్గానికి వెళ్లిన మాజీ సీఎం జగన్ కు డొక్కు కారు సమకూర్చారంటూ గుర్తుచేస్తోంది. అదేవిధంగా గత నెలలో గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లిన సందర్భంలోనూ సరిపడా సెక్యూరిటీ కల్పించలేదని చెబుతోంది. జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదుచేసిన వైసీపీ, తాజా పరిణామం తర్వాత మరోమారు కేంద్రం పెద్దలను కలిసి జగన్ బందోబస్తుపై తమ ఆందోళన తెలియజేయాలని నిర్ణయించారంటున్నారు.

# వైద్య రంగంలో మరో మైలురాయి..

## క్యాన్సర్ చికిత్సను మార్చేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలు




**యూకే :**క్యాన్సర్ అనేది చాలా డేంజర్ రోగం అని మనందరికీ తెలుసు. అయితే, మన దేశానికి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ కింద పనిచేసే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఒక మంచి పని చేశారు. వాళ్లు కొత్త రకం చిన్న చిన్న అయస్కాంతపు రేణువుల్ని (నానోపార్టి కల్స్) తయారు చేశారు. ఇవి క్యాన్సర్ ట్రీట్‌మె ంట్‌కు బాగా హెల్ప్ చేస్తాయట.ఈ నానోపార్టికల్స్‌ను వాడి తయారుచేసిన అయస్కాంతపు సిస్టమ్ క్యాన్సర్ కణాల వేడిని పెంచి ట్రీట్ చేస్తుంది. దీన్ని అయస్కాంత హైపర్థెర్మియా అంటారు. క్యాన్సర్ చాలా ప్రమాదకరమైన రోగాల్లో ఒకటి. ఇప్పుడున్న ట్రీట్‌మెంట్ పద్ధతుల్లో రేడియేషన్, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ బాగా పనిచేస్తాయి.నానోపార్టికల్స్‌ను తయారు చేయడం కష్టంఅయితే ఈ ట్రీట్‌మెంట్స్‌లో చాలా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఖరీదు కూడా ఎక్కువ. చాలా మందికి ఇవి అందుబాటులో ఉండవు. అందుకే టీమ్ నానోమాగ్నెట్‌లపై దృష్టి పెట్టింది. ఇవి క్యాన్సర్ కణాలను వేడి చేసి చంపేస్తాయి (హైపర్థెర్మియా). ఈ ట్రీట్‌మెంట్‌లో సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉంటాయి. బయటి నుండి అయస్కాంత క్షేత్రంతో దీన్ని కంట్రోల్ చేయవచ్చు. నానోమాగ్నెట్‌ల సైజు, ఇతర ప్రాపర్టీస్ వాటి వేడిని పుట్టించే శక్తిపై నేరుగా ప్రభావం చూపుతాయి. అందుకే మంచిగా వేడిని పుట్టించే, శరీరానికి హాని చేయని నానోపార్టికల్స్‌ను తయారు చేయడం కష్టం.అందుకోసం ఈ టీమ్ ఒక పాత కెమికల్ పద్ధతిని ఉపయోగించి, కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు కలిపిన చిన్న చిన్న కోబాల్ట్ క్రోమైట్ అయస్కాంతపు రేణువుల్ని తయారు చేసింది. ఈ రేణువుల్ని ఒక ద్రవంలా చేసి, బయటి నుండి అయస్కాంత క్షేత్రాన్ని అప్లై చేసినప్పుడు అవి వేడిని పుట్టించాయి.46 డిగ్రీల వరకు వేడిపరిశోధకులు ఏం చెప్పారంటే, “ఈ అయస్కాంత నానోపార్టికల్స్ వేడిని పుట్టించే పద్ధతిని క్యాన్సర్ కణాల ట్రీట్‌మెంట్‌లో వాడొచ్చు. ఒక నిర్దిష్ట టైమ్ వరకు కణం వేడిని 46 డిగ్రీల సెల్సియస్ వరకు పెంచితే, క్యాన్సర్ ఉన్న చోట ఆ కణాలు చనిపోతాయి (నెక్రోసిస్). ఈ విషయాలన్నీ ఇటీవల నానోస్కేల్ అడ్వాన్సెస్ అనే ఒక సైన్స్ జర్నల్‌లో పబ్లిష్ అయ్యాయి. ఇది యూకేలోని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ వాళ్లు చూసే ఒక జర్నల్.

# కల్తీ కల్లు తాగి 58 మందికి అస్వస్థత




**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తీవ్ర కలకలం రేపింది. సోమవారం కల్తీ కల్లు తాగి తొలుత 15 మంది అస్వస్థతకు గురయ్యారు. నస్రుల్లా బాద్ మండలం అంకోల్, అంకోల్ తండా, దుర్కి, బీర్కూర్ దామరంచ గ్రామాల్లో కల్తీ కల్లు తాగిన బాధితులు అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ కల్లు ప్రభావంతో మతిస్థిమితం కోల్పోయి వింతగా ప్రవర్తిస్తుండడంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాన్సువాడ, నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి కల్లు బాధితులను తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సను ప్రారంభించారు.58కి చేరిన అస్వస్థతుల సంఖ్యకల్తీ కల్లు బాధితులు ప్రస్తుతానికి 58కి చేరింది. బాధితుల్లో పలువురి పరిస్థితి సీరియస్ గా ఉందని వైద్యులు తెలిపారు.

# ఎన్డీఏ సర్కారులో ఏపీకి మరీ ఇంత అన్యాయమా



**విజయవాడ :**కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏపీకి అన్యాయం చేస్తుందా? అంటే ఓ విషయంలో తీరని అన్యాయమే జరుగుతుందని నవ్యాంధ్ర వాసులు వాపోతున్నారు. 2014 నుంచి దేశాన్ని పాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ మెట్రో రైలు ప్రాజెక్టుకు నిధుల విడుదల చేయడంలో జాప్యం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం మనగడకు ప్రధాన స్తంభంలా నిలిచిన ఏపీకి ఇప్పటికైనా న్యాయం చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. కాగితాలకే పరిమితమైన విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు మోక్షం కల్పించాలని కోరుతున్నారు.దేశంలో 2014 తర్వాత మెట్రో రైల్ ప్రాజెక్టుల్లో వేగం పెరిగింది. గతంలో కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన మెట్రో రైలు మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించింది. పట్నా, కొచ్చి, భువనేశ్వర్ వంటి నగరాలకు మెట్రో రావడం దీనికి ఉదాహరణగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీలోని విజయవాడ, విశాఖలకు మెట్రో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. అయితే పదకొండేళ్లుగా ఈ ప్రాజెక్టులు ప్రతిపాదన దశల్లోనే ఉండిపోవడంపై విచారణ వ్యక్తమవుతోంది. ఈ రెండు నగరాలతోపాటుగా ప్రతిపాదన చేసిన ఇతర నగరాల ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరుకోవడం ఏపీ వాసులను ఆవేదనకు గురిచేస్తోందని చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్షిణ భారతదేశంలో మెట్రో రైలు లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలిచిపోయిందని ఆవేదన చెందుతున్నారు.దక్షిణ భారత్ లో ఐదు ప్రధాన రాష్ట్రాలు ఉండగా, తెలంగాణకు హైదరాబాద్ మెట్రో, తమిళనాడుకు చెన్నై మెట్రో, కేరళకు కొచ్చి మెట్రో, కర్ణాటకకు బెంగళూరు మెట్రో ఉన్నాయి. కానీ, ఏపీకి ఇంతవరకు మెట్రో లేదు. గత పదేళ్లుగా వెనకబడిన మెట్రో ప్రాజెక్టును ఇప్పటికైనా పట్టాలెక్కించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఏపీలోని వైజాగ్, విజయవాడ కన్నా చిన్న నగరాలైన బిహార్ రాజధాని పట్నా, ఒడిశా రాజధాని భువనేశ్వర్ కు మెట్రో ఉందని, కానీ, ఏపీలో వయబులిటీ ఉన్న విశాఖ, విజయవాడకు మెట్రో సౌకర్యం లేకపోవడం లోటుగా అభివర్ణిస్తున్నారు. అదేవిధంగా కేరళకు రాజధాని కూడా కాని కొచ్చిలో మెట్రో ఉండటం, ఆ నగరం జనాభా విశాఖ, విజయవాడ కన్నా తక్కువగా ఉండటాన్ని గుర్తుచేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి విజయవాడ, విశాఖ మెట్రోకు నిధులు సాధించేలా అడుగులు వేయాలంటున్నారు. పదేళ్లుగా ఊరిస్తున్న విశాఖ, విజయవాడ మెట్రోపై చంద్రబాబుకు ఆసక్తి ఉన్నా, ప్రాజెక్టుకు కనీసం భూ సేకరణ కూడా చేపట్టకపోవడం నిరాశకు గురిచేస్తోందని అంటున్నారు. కాగితాలపై తప్ప మరెక్కడా కనిపించని మెట్రోకు సీఎం చంద్రబాబే దారులు వేయాలనే డిమాండు వినిపిస్తోంది. ప్రస్తుతం విజయవాడ, విశాఖ నగరాల్లో నగర ప్రయాణం నరకంగా మారుతోంది. గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ లతో ప్రజలు విసిగిపోతున్నారు. రాజధాని అమరావతికి పక్కనే ఉన్న విజయవాడలో రద్దీ రోజురోజుకు పెరిగిపోతోంది. దీంతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. దీని నివారణకు మెట్రోయే మార్గమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.2014లోనే ప్రతిపాదించిన మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లోనే స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేసింది. విజయవాడ మెట్రోకు 8 అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపాయి. జర్మనీకి చెందిన బ్యాంకు రుణం ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఇక విశాఖ మెట్రో కోసం కొరియన్ బ్యాంకు రుణమిస్తామని చెప్పింది. 2017లో బిడ్డింగ్ దశకు చేరుకున్న విశాఖ మెట్రో ఆ తర్వాత ఒక్క అడుగు ముందుకు పడలేదని అంటున్నారు. గత ప్రభుత్వం వీటిపై ఆసక్తి చూపకపోవడంతో ఎటువంటి కదలికకు నోచుకోలేకపోయింది. ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుల వేగం పెంచాలని డిమాండ్ వినిపిస్తోంది.

# గవర్నర్ గిరీ చెల్లదు.. సుప్రీం సంచలన తీర్పు



**తమిళనాడు:**తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరును తప్పుపడుతూ, ఆయన పెండింగులో పెట్టిన 10 బిల్లులను ఆమోదిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గత కొంతకాలంగా రాష్ట్రంలో ఎన్నికైన ప్రజాప్రభుత్వంతో కయ్యానికి కాలుదు వ్వుతున్న గవర్నర్ రవికి సుప్రీం తీర్పుతో షాక్ ఇచ్చినట్లైంది. కేంద్ర ప్రభుత్వమే సుప్రీం అన్నట్లు డీఎంకే ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారిన గవర్నర్ రవిపై తమిళనాడులో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వానికి పెద్ద ఊరట దక్కింది. దీంతో ఈ తీర్పు తమ ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదని అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుందని సీఎం స్టాలిన్ స్పందించారు .తమిళనాడు గవర్నర్ తీరును తప్పుపడుతూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్వాగతి ంచారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తి, సమాఖ్య రాజకీయాల కోసం పోరాడుతున్న తమకు సుప్రీంకోర్టు అండగా నిలవడంపై సీఎం హర్షం ప్రకటించారు. సుప్రీం తీర్పును చారిత్రాత్మకంగా అభివర్ణించిన ముఖ్యమంత్రి, అన్ని రాష్ట్రాలకు ఊరట దక్కిందన్నారు. అసెంబ్లీ ఆమోదించిన 10కి పైగా బిల్లులను గవర్నర్ రవి తన అధికారాలతో అడ్డుకోవడం సరికాదని సుప్రీం అభిప్రాయపడింది. గవర్నర్ చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లలను సవరణ కోసం తిప్పి పంపే అధికారం గవర్నరుకు ఉంటుంది. అయితే బిల్లులను తొక్కిపెట్టే అధికారం మాత్రం గవర్నర్ లకు లేదు. తమిళనాడులోనే కాదు బీజేపీయేతర పార్టీలు పాలిత రాష్ట్రాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. గతంలో తెలంగాణ గవర్నరుగా తమిళసై సౌందర్ రాజన్ ఉన్నప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఈ నేపథ్యంలో తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం వెలువరించిన తీర్పు చర్చనీయాంశమవుతోంది.గవర్నర్ రవి బిల్లును నిలిపివేసిన రోజు నుంచి ఆమోదిస్తున్నట్లు సుప్రీం తీర్పునివ్వడం సంచలనంగా మారింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ సంచలన తీర్పు నిచ్చింది. గవర్నర్ తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షమంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అసెంబ్లీ ఆమోదించిన కీలక బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడంతో స్టాలిన్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. గవర్నర్ తీరును తప్పుపడుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ జరిపిన న్యాయస్థానం

గవర్నర్ ఒకసారి తిరస్కరించిన బిల్లును అసెంబ్లీ మళ్లీ ఆమోదించిన తర్వాత రెండోసారి అదే బిల్లును రాష్ట్రపతికి పంపే అధికారం గవర్నర్లకు లేదని సుప్రీం స్పష్టం చేసింది. రాష్ట్ర విశ్వ విద్యాలయాల వైస్ చాన్సలర్ల నియామకానికి సంబంధించిన బిల్లులను గవర్నర్ రవి ఆమోదించలేదు.


# ఆస్పత్రి పాలైన అలేఖ్య చిట్టి.. మమ్మల్ని వదిలేయండి అంటూ వేడుకోలు



**హైదరాబాద్:**పచ్చళ్ల వ్యాపారంతో గుర్తింపు పొందిన అలేఖ్య చిట్టి చివరకు అన్ని వైపుల నుంచి వచ్చిన విమర్శలతో ఆస్పత్రి పాలైంది. ఓ కస్టమర్ ను కించపరిచేలా ఆమె తిట్టడం.. ఆ ఆడియో వైరల్ కావడంతో ఈమె నెటిజన్లకు టార్గెట్ అయ్యింది. సెలబ్రెటీలు తప్పుపట్టారు. దీనితో ఆమెపై గత కొద్ది రోజులుగా భారీగా ట్రోలింగ్ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అలేఖ్య చిట్టి డిప్రెషన్‌కు గురై ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.పచ్చళ్ల వ్యాపారంతో పాటు యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న అలేఖ్య చిట్టికి ఇటీవల ఒక కస్టమర్‌తో ధరల విషయంలో వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా అలేఖ్య చిట్టి అసభ్య పదజాలంతో దూషించడంతో ఆ ఆడియో వైరల్ అయింది. దీంతో నెటిజన్లు ఆమెను తీవ్రంగా ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. గతంలో ఆమె చేసిన వీడియోలు, ఆడియోలను కూడా వెలికితీసి ట్రోల్ చేశారు. ఈ దెబ్బతో ఆమె వ్యాపారం కూడా మూతపడే పరిస్థితికి చేరుకుంది.ట్రోలింగ్ తీవ్రం కావడంతో అలేఖ్య చిట్టి క్షమాపణ కోరుతూ వీడియో విడుదల చేసింది. కన్నీటితో తన తప్పును ఒప్పుకున్నప్పటికీ ట్రోలింగ్ ఆగలేదు. దీంతో ఆమె మానసిక ఒత్తిడికి గురై నీరసించిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ఐసీయూలో కృత్రిమ ఆక్సిజన్ అందిస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై అలేఖ్య చిట్టి అక్క సుమి ఒక వీడియో విడుదల చేశారు. తన చెల్లి చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ చెప్పినప్పటికీ ట్రోలింగ్ ఆగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలేఖ్య బ్రీతింగ్ సరిగ్గా తీసుకోలేకపోతోందని, ఆమె పరిస్థితి చాలా దారుణంగా ఉందని కన్నీళ్లు పెట్టుకున్నారు. తమ తండ్రి చనిపోయి కేవలం మూడు నెలలే అయిందని, ఇప్పుడు మరో బాధను తట్టుకునే శక్తి తమకు లేదని ఆమె వేడుకున్నారు. పచ్చళ్ల వ్యాపారం, యూట్యూబ్ తమకు వద్దని, తమ చెల్లి క్షేమంగా ఉంటే చాలని సుమి ఆవేదనగా తెలిపారు.

ఇక అలేఖ్య చెల్లెలు కూడా ఆవేదనతో మరో వీడియో విడుదల చేసింది. 'మా అక్క చావు బతుకుల్లో ఉంది. తనకేమైనా అయితే మీరే బాధ్యులు అంటూ ఒక వీడియోను విడుదల చేసింది. మేం చేసిన తప్పుకు మా వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. రోడ్డుమీదకు లాగేశారని.. ఇప్పటికైనా మమ్మల్ని వదిలేసి బతకనివ్వండి అంటూ చెల్లెలు బాధతో ఆక్సిజన్ సిలిండర్ల ముందు వీడియో విడుదల చేసింది.అలేఖ్య చిట్టి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఆమెను ట్రోల్ చేయడం ఆపాలని అభిప్రాయపడుతున్నారు. ఒక వ్యక్తి చేసిన తప్పుకు ఈ స్థాయిలో శిక్షించడం సరికాదని, ఆమె క్షమాపణ చెప్పిన తర్వాత కూడా వేధించడం మానవత్వం కాదని అంటున్నారు.మొత్తానికి, అలేఖ్య చిట్టి ఒక చిన్న వివాదంతో మొదలైన ట్రోలింగ్ కారణంగా ఆస్పత్రి పాలవడం బాధాకరమైన విషయం. ఈ ఘటన సోషల్ మీడియాలో హద్దులు మీరిన ట్రోలింగ్‌పై మరోసారి చర్చకు దారితీసింది. తప్పు చేసిన వారు క్షమాపణ కోరిన తర్వాత కూడా సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# నో బ్రష్.. నో టూత్‌పేస్ట్ అయినా జంతువుల దంతాలు తెల్లగా ఎలా ఉంటాయబ్బా



**హైదరాబాద్:**మనం ప్రతి రోజూ బ్రష్ చేస్తుంటాం. రకరకాల టూత్ పేస్టులను వాడుతూ నోటిని శుభ్రం చేసుకుంటాం. ఉదయం లేచిన తర్వాత, రాత్రి పడుకునే ముందు మీ దంతాలను బాగా శుభ్రం చేసుకుంటారు. నోటి ఆరోగ్యం గురించి పూర్తిగా శ్రద్ధ తీసుకుంటారు. అయినప్పటికీ కొందరి దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. ప్రపంచంలోని దాదాపు ప్రతి ఒక్కరితోనూ ఈ సమస్య సాధారణం. వేల ప్రయత్నాలు చేసినా దంతాల పసుపు రంగు తగ్గదు. దీనికి విరుద్ధంగా జంతువులు ఎప్పుడూ బ్రష్ చేయవు, నోటి ఆరోగ్యం గురించి పట్టించుకోవు. వాటి ఇష్టం వచ్చినట్లు తింటాయి, త్రాగుతాయి. అయినప్పటికీ వాటి దంతాలు మెరుస్తూ ఉంటాయి. ఎప్పుడూ పసుపు రంగులోకి మారవు. జంతువులకు కావిటీస్ వంటి సమస్యలు ఉండవు. ఎందుకిలా జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా?మన శరీరం ప్రతి అవయవంపై మన ఆహారం ప్రభావం చూపుతుంది. మనం ఏమి తింటే, శరీరం అలా ప్రతిస్పందిస్తుంది. మన దంతాల పరిస్థితి కూడా అంతే. కొన్ని ప్రత్యేక పదార్థాలు తీసుకోవడం వల్ల దంతాలలో పసుపు రంగు పెరుగుతుంది. ఇందులో టీ, కాఫీ, ధూమపానం కూడా ఉన్నాయి. కొన్ని పరిశోధనలలో చక్కెర తినడం వల్ల కూడా దంతాలలో పసుపు రంగు పెరుగుతుందని తేలింది. దీనితో పాటు పొగాకులో ఉండే టార్, నికోటిన్ కూడా దంతాలలో పసుపు రంగును కలిగిస్తాయి.జంతువుల దంతాలు ఎల్లప్పుడూ మెరిసేలా ఎందుకు ఉంటాయి?మీరు జంతువులను చూసి ఉంటారు. రోజంతా అవి ఇష్టం వచ్చినట్లు తింటూ ఉంటాయి. అంతేకాకుండా జంతువులు మురికి నీరు కూడా తాగుతాయి. అయినప్పటికీ వాటి దంతాలు తెల్లగా, మెరుస్తూ ఉంటాయి. వాటి దంతాలలో కావిటీస్ కూడా ఉండవు. కానీ ఎందుకిలా జరుగుతుంది? వాస్తవానికి జంతువులు తమ దంతాలను శుభ్రం చేసుకోవడానికి సహజమైన మార్గాన్ని అనుసరిస్తాయి. వాటి ఆహారంలో ఎక్కువగా ఫైబర్ ఉండే పదార్థాలు ఉంటాయి. దీని వల్ల వాటి దంతాలు వాటంతట అవే శుభ్రమవుతూ ఉంటాయి.జంతువుల దంతాలు ఎందుకు బలహీనంగా ఉండవు?మనిషి ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం తింటాడు. అంటే మన ఆహారం వండినది, అయితే జంతువుల ఆహారం చాలా సహజమైనది. అంటే ప్రకృతి ఏ విధంగా సృష్టించిందో జంతువులు దానిని అలాగే తీసుకుంటాయి. దీనితో పాటు అవి చెట్ల బెరడు లేదా ఎముకలకు కూడా నములుతూ ఉంటాయి. అలా చేయడం వల్ల వాటి దంతాలలోని బ్యాక్టీరియా నశిస్తుంది.

# భూమ్మీద గాజా అనే జాగా లేకుండా.. ఇజ్రాయెల్ విధ్వంసం.. ట్రంప్ కోసం



**అమెరికా :**కేవలం 45 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 20 లక్షల మంది ప్రజలు.. ఉపాధి అవకాశాల మాట దేవుడెరుగు.. కనీసం తాగేందుకు కూడా నీరు దొరకని పరిస్థితి.. దీనికితోడు అత్యంత పేదరికం.. అదీ కాకుండా మిలిటెన్సీ.. తమ సొంత భూమిని కాపాడుకునేందుకు ఆయుధాలు పట్టిన వారిని మిలిటెంట్లు అని.. వారి హింసాకాండను వ్యతిరేకించే వాళ్లు టెర్రరిస్టులని అంటుంటారు.ఇదంతా భూమ్మీద ప్రస్తుతం నరకంగా భావిస్తున్న గాజా పరిస్థితి.. 2023 అక్టోబరులో ఇజ్రాయెల్ పై హమాస్ మిలిటెంట్ల అనూహ్య దాడి తర్వాత అత్యంత దారుణమైన వాతావరణంలో చిక్కుకుంది. తరచూ ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రజలు ఒక దిక్కు నుంచి మరో దిక్కుకు వెళ్లాల్సి వస్తోంది. కొన్ని లక్షల మంది ఇలా తమ శిబిరాలను మార్చుకున్నారు.గాజా, రఫా, ఖాన్ యూనిస్, డేర్ అల్ బలాహ్.. ఇవీ గాజాలోని ప్రాంతాలు. అయితే, ఇజ్రాయెల్ దాడులతో చాలా భూభాగం రక్తసిక్తమైంది. చాలావరకు ఇజ్రాయెల్ నియంత్రణలో ఉంది.ఇప్పుడు గాజాను పూర్తిగా నాశనం చేయాలని ఇజ్రాయెల్ కంకణం కట్టుకుంది. శ్మశానంగా మార్చేసి.. పాలస్తీయన్లను వెళ్లగొట్టే ప్రణాళికలో ఉంది. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజాను స్వాధీనం చేసుకుని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ప్రతిపాదనలు చేసిన సంగతి తెలిసిందే.బహుశా ట్రంప్ ఉద్దేశాల మేరకే గాజాలో వసతులు అన్నిటినీఇజ్రాయెల్ ధ్వంసం చేస్తోందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. వాస్తవానికి గాజాకు మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. ఉన్న ఆ కాస్త వాటినీ ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తోందట. పంట పొలాలను నాశనం చేసి.. భవనాలను కూల్చివేసి.. ప్రజలు వెళ్లిపోయేలా చేసి.. గాజాను పూర్తిగా నిర్మూలించే ప్రణాళిక అన్నమాట. ఒకవేళ తిరిగి వచ్చినా గాజా ప్రజలు మళ్లీ వసతులను వాడుకోలేనంతగా ధ్వంసం చేస్తోందని సాక్షాత్తు ఇజ్రాయెల్ సైనికులు ఐదుగురు అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.2023కు ముందు.. ఇప్పటికి చూస్తే గాజాలో సగం ఇజ్రాయెల్ కంట్రోల్ లోకి వచ్చింది. ఇపుడు ఆ భూమిని మిలటరీ బఫర్ జోన్ గా సైన్యం మార్చేస్తోంది. హమాస్ ను ఓడగొట్టి గాజాపై భద్రతను కంట్రోల్ చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ చెప్పారు.గాజాల ప్రజలు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగలదని.. వారు ఎప్పటికీ తిరిగి రాలేరని విధ్వంసంలో పాల్గొంటున్న ఓ సైనికుడు తెలపడం గమనార్హం. గాజా నేల బీడుగా మారిపోతోందని వ్యాఖ్యానించాడు.

అది బఫర్ జోన్ కాదు కిల్ జోన్..గాజా ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోగా ఆ ప్రదేశాలను బఫర్ జోన్ లుగా మార్చిన ఇజ్రాయెల్ సైన్యం.. అక్కడి నీరు, నేల, చెట్టు, చేమను నాశనం చేసింది. ఇపుడు అదొక కిల్ జోన్. ఎందుకంటే.. తమపై దాడిచేసిన మిలిటెంట్లనే కాదు.. వారి భార్యలు, పిల్లలతో పాటు పిల్లులు, కుక్కలనూ చంపుతున్నారు ఇజ్రాయెల్ సైనికులు.

# విశాఖ సమీపంలో కేంద్రం మరో సంచలనం


**విశాఖ :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి , ప్రగతికి విషయంలో అందివచ్చిన అన్ని అవకాశాలను ఆంధ్రాకు తీసుకొస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో ఉన్న పొత్తును ఆయన పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ ఆంధ్రాకు పెద్ద ఎత్తున నిధులు, పథకాలు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.చంద్రబాబు నాయుడు ఏపీ తీర ప్రాంతా నికున్న అడ్వంటేజ్ ను అనుకూలంగా మార్చుకుం టున్నారు. వచ్చే ఏడాది తీర ప్రాంత ఆంధ్రప్రదేశ్‌లో అణు జలాంతర్గాములు , ఇతర యుద్ధనౌకల కోసం ఒక వ్యూహాత్మకమైన కొత్త నౌకాదళ స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న నౌకాదళ చొరబాటును ఎదుర్కోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో, పశ్చిమ తీరంలో కర్ణాటకలోని కార్వార్ స్థావరాన్ని కూడా దేశం బలోపేతం చేస్తోంది.. ఆధునీకరిస్తోంది.తూర్పు నౌకాదళ కమాండ్ యొక్క ప్రధాన కార్యాలయం కావడంతో విశాఖ



ఎల్లప్పుడూ నౌకాదళ స్థావరాన్ని బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక ప్రదేశంగా ఉంది. విశాఖపట్నం నుండి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తీరప్రాంతంలోని రాంబిల్లి అనే మారుమూల గ్రామంలో కొత్త నౌకాదళ స్థావరాన్ని ఏర్పాటు చేయనున్నారు. అణు జలాంతర్గాములను ఉంచడానికి ఇక్కడ భూగర్భంలో ప్రత్యేక స్థావరాలు , సొరంగాల వ్యవస్థ ఉంటుంది.ఈ వ్యూహాత్మక స్థావరం గూఢచారి ఉపగ్రహాల కంటపడకుండా జలాంతర్గాములు బంగాళాఖాతంలోకి నిశ్శబ్దంగా ప్రవేశించడానికి వీలు కల్పిస్తుంది. ఇక్కడి నుండి, అవి కీలకమైన మలక్కా జలసంధి , దాని దాటి కూడా వెళ్లగలవు. రాంబిల్లి అభివృద్ధిని ప్రాజెక్ట్ వర్ష క్రింద చేపట్టనున్నారు. తరువాత దీనిని కర్ణాటకలోని కార్వార్ స్థావరంలో ప్రాజెక్ట్ సీబర్డ్ క్రింద చేపడుతున్న అభివృద్ధికి సమానంగా దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తారు.ప్రాజెక్ట్ సీబర్డ్ యొక్క రెండవ దశ విస్తరణ కార్వార్‌లో 32 యుద్ధనౌకలను నిలపడానికి వీలు కల్పిస్తుంది. పోర్ట్, తూర్పు నౌకాదళ స్థావరం , జలాంతర్గామి స్థావరంతో పాటు, ఐటీ సంస్థలు.. విద్యా కార్యకలాపాల స్థాపనతో విశాఖపట్నం త్వరలో వివిధ రంగాలలో కార్యకలాపాల కేంద్రంగా మారుతుంది. కార్యకలాపాలు పెరగడం పరోక్షంగా ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కలిగిస్తుంది. ఇది టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం యొక్క ఎన్నికల హామీ అయిన ఉపాధి కల్పనను నెరవేర్చడానికి.. ప్రజల తలసరి ఆదాయాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది, తద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంది.

# దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు దోషుల ఉరిశిక్షను సమర్థించిన హైకోర్టు

**దిల్‌సుఖ్‌నగర్ :**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు విధించిన ఉరిశిక్షను సవాల్ చేస్తూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. తద్వారా ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.2013 ఫిబ్రవరి 21న హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన జంట పేలుళ్లలో 18 మంది ప్రాణాలు కోల్పోగా 131 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు 2016 డిసెంబర్ 13న ఉరిశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ అర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు.ఎన్ఐఏ కోర్టు



విధించిన ఉరిశిక్షను ధృవీకరించాలని కోరుతూ ఆ తీర్పును హైకోర్టుకు నివేదించగా, నిందితులు కూడా కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని అప్పీళ్లు దాఖలు చేశారు. జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం ఈ అప్పీళ్లపై సుమారు 45 రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం, మంగళవారం ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ తుది తీర్పును వెలువరించింది.-ఉలిక్కిపడిన హైదరాబాద్ నగరం:2013 ఫిబ్రవరి 21న సాయంత్రం 7 గంటల సమయంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాప్, మిర్చిపాయింట్ వద్ద 100 మీటర్ల దూరంలో రెండు బాంబులు పేలాయి. మొదటి బాంబు కోనార్క్ థియేటర్ ఎదురుగా ఉన్న ఆనంద్ టిఫిన్స్ వద్ద పేలగా, రెండో బాంబు వెంకటాద్రి థియేటర్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాండ్ మధ్య పేలింది. ఉగ్రవాదులు సైకిళ్లపై బాంబులు అమర్చారని, పేలుళ్లలో ఐరన్ బోల్ట్‌లు, అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించారని పోలీసులు తెలిపారు. ఈ పేలుళ్ల వెనుక ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో ఎన్ఐఏ రంగంలోకి దిగి యాసిన్ భత్కల్‌తో సహా పలువురు నిందితులను అరెస్టు చేసింది.హైకోర్టు తాజా తీర్పు దేశంలో ఉగ్రవాద దాడులపై జరుగుతున్న న్యాయ పోరాటంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ తీర్పుతో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల బాధితులకు కొంత ఊరట లభించినట్లయింది. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇంకా పరారీలో ఉండటం గమనార్హం. మిగిలిన ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష ఖరారు కావడంతో ఈ కేసు ఒక కొలిక్కి వచ్చినట్లయింది.

# ఏపీకి కొత్త డీజీపీ ఆయనేనా



**అమరావతి:**ఏ ప్రభుత్వంలో నైనా డీజీపీ పోస్టుకు ఎంతో విలువ ఉంటుంది. ప్రభుత్వం అంటే కీలక అంగాలుగా రెవిన్యూ పోలీస్ ఉంటారు. అందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు ఉన్నారు అన్నది చూస్తారు అలాగే డీజీపీగా ఎవరు ఉన్నారు అన్నది కూడా ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తారు.లా అండ్ ఆర్డర్ అన్నది ప్రభుత్వం ప్రధాన విధులలో ఒకటి. అందువల్ల ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో డీజీపీని ఎన్నో ఆలోచించి ఎంపిక చేస్తుంది. ఇక డీజీపీ కానీ ఇతర పోస్టుల విషయంలో సీనియారిటీని చూడాలన్నది ఒక ప్రోటోకాల్. కానీ ప్రభుత్వ అధినేతలు ఏమి అనుకుంటే అదే జరుగుతుంది. అలా సీనియారిటీని తప్పించి తమకు కావాల్సిన వారిని నియమించుకున్న సందర్భాలు గతంలో ఉన్నాయి.ఇదిలా ఉంటే ప్రస్తుతం డీజీపీగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ ఏడాది ఆగస్ట్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దాంతో కొత్త డీజీపీ ఎవరు అన్న చర్చ తెర మీదకు వస్తోంది. డీజీపీ పోస్టు కోసం చూస్తే సీనియారిటీ ప్రకారం చాలా మంది లిస్ట్ లో ఉన్నారుఏకంగా 12 మంది దాకా సీనియర్ పోలీస్ ఆఫీసర్లు ఈ జాబితాలో ఉన్నారని అంటున్నారు 1991 బ్యాచ్ కి చెందిన మాదిరెడ్డి ప్రతాప్ ఈ విషయంలో అగ్ర స్థానంలో ఉన్నారు. అలాగే 1992 బ్యాచ్ కి చెందిన పీఎస్ఆర్ ఆంజనేయులు, కేవీఆర్ ఎన్ రాజేంద్రనాథ్ రెడ్డి, నళినీ ప్రభాత్ ఉన్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్ 1993 బ్యాచ్ కి చెందిన వారుగా ఉన్నారు. ఇక పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యనార్, బాలసుబ్రమణ్యం, కృపానంద్ త్రిపాఠీ 1994 బ్యాచ్ లో ఉన్నారు.ఇక చూస్తే హరీష్ కుమార్ గుప్తాకు ఎక్స్‌టెన్షన్ ఉండకపోవచ్చు అని అంటున్నారు దాంతో ఈ పేర్లలో సీనియారిటీని జాబితాను రెడీ చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిస్తుంది అని అంటున్నారు. అలాగే షార్ట్ లిస్ట్ గా ముగ్గురు పేర్లతో కేంద్రానికి పంపిస్తే అందులో నుంచి ఒకరి పేరుని కేంద్రం ఎంపిక చేస్తుంది. వారే ఏపీకి కొత్త డీజీపీ అవుతారు అని అంటున్నారు.అయితే ప్రభుత్వం సీనియారిటీ ప్రోటోకాల్ ని అనుసరించి షార్ట్ లిస్ట్ తయారు చేస్తుందా లేక అది పక్కన పెట్టి లిస్ట్ ప్రిపేర్ చేస్తుందా అన్నది చర్చగా ఉంది గతంలో జగన్ సర్కార్ సీనియారిటీ లిస్ట్ పక్కన పెట్టి రాజేంద్రనాథ్ రెడ్డికి డీజీపీ బాధ్యతలు అప్పగించింది.అయితే సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకుంటే అందరిలో సీనియర్ మోస్ట్ అయిన మాదిరెడ్డి ప్రతాప్ పేరు వినిపిస్తోంది. 1991 బ్యాచ్ కి చెందీ ఆయన 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. దాంతో పాటు ఆయన సమర్థత అనుభవం పరిగణనలోకి తీసుకుంటే ఆయనే కొత్త డీజీపీగా అయితే బాగుంటుంది .

# వినియోగదారు ఫోరం పరిమితి చెప్పిన కలకత్తా హైకోర్టు



**కలకత్తా :**కీలక వ్యాఖ్య చేసింది కలకత్తా హైకోర్టు. వినియోగదారుల హక్కులు.. వారికి జరిగే నష్టాలను విచారించి.. వాణిజ్య సంస్థలకు ఫైన్ వేసే వినియోగదారుల ఫోరం పరిమితుల్ని తాజాగా స్పష్టం చేసింది. వినియోగదారుల ఫోరం అరెస్టు వారెంట్ జారీ చేయలేదని పేర్కొంది. కేవలం సివిల్ జైలుకు పంపేలా ఆదేశాలు మాత్రం ఇవ్వగలదన్న క్లారిటీని హైకోర్టు ఇచ్చింది. ఇంతకూ ఈ వ్యవహారం తెర మీదకు ఎందుకు వచ్చిందన్నది చూస్తే..2013లో ట్రాక్టర్ కొనుగోలు కోసం ఫైనాన్స్ కంపెనీకి.. లోన్ తీసుకున్న వ్యక్తికి మధ్య రుణ ఒప్పందం జరిగింది. దీనికి సంబంధించి ఫైనాన్స్ కంపెనీ తప్పుల్ని ఎత్తి చూపుతూ ఫోరంను ఆశ్రయించారు. దీనికి స్పందిస్తూ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ నేపజత్యంలో జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఒక పిటిషనర్ కేసు దాఖ లు చేశారు.ఈ కేసు విచారణ హైకోర్టు ముందుకు వచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద ఎలాంటి అరెస్టు వారెంట్ ను జారీ చేయడానికి చట్టం ఫోరానికి అధికారం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇది వినియోగదారుల రక్షణ చట్టంలో నిర్దేశించిన నిబంధన పరిధికి వెలుపల ఉందన్నారు. పిటిషనర్ పై జారీ చేసిన అరెస్టు వారెంట్ ను రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది.

# రూ.45 లక్షలు..ఇండియాలోనే అత్యంత ఖరీదైన నంబర్ ప్లేట్




**కేరళ :**కొన్నిసార్లు సంఖ్యలు అదృష్టాన్ని తెచ్చిపెడతాయని చాలా మందికి నమ్మకం. మరికొందరికి ప్రత్యేకమైన గుర్తింపును కలిగిస్తాయి. తమ వాహనానికి కూడా అలాంటి ప్రత్యేకమైన నంబర్ ప్లేట్ ఉండాలని చాలా మంది కోరుకుంటారు. ఈ కోరికతోనే ఒక వ్యక్తి ఏకంగా ఒక సాధారణ కారు ధర కంటే ఎక్కువ వెచ్చించి ఫ్యాన్సీ నంబర్‌ను సొంతం చేసుకున్నాడు. కేరళలో జరిగిన ఈ సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే, కేరళలోని ఎర్నాకుళం ఆర్టీవో కార్యాలయంలో ఇటీవల అనే ఫ్యాన్సీ నంబర్‌ను వేలానికి ఉంచారు. ఈ ప్రత్యేకమైన నంబర్‌ను దక్కించుకోవడానికి ఐదుగురు పోటీ పడ్డారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో చివరకు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీకి చెందిన వ్యక్తి ఊహించని ధర పలికాడు. ఏకంగా రూ.45.99 లక్షలు చెల్లించి ఆ ఫ్యాన్సీ నంబర్‌ను తన సొంతం చేసుకున్నాడు. భారతదేశ చరిత్రలో ఒక వాహన నంబర్ ప్లేట్‌కు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి అని సమాచారం.చాలా మంది తమ వాహనాలకు అదృష్ట సంఖ్యలు లేదా తమకు ఇష్టమైన ప్రత్యేకమైన కాంబినేషన్‌తో కూడిన నంబర్లు ఉండాలని ఆరాటపడుతుంటారు. ఇందుకోసం ఆర్టీవో కార్యాలయాల్లో జరిగే వేలం పాటల్లో పాల్గొని లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే కేరళలో జరిగిన ఈ వేలం పాట ఒక అడుగు ముందుకేసి, ఒక వ్యక్తి ఏకంగా ఒక మీడియం సైజ్ కారు కొనేంత డబ్బును కేవలం నంబర్ ప్లేట్ కోసం వెచ్చించడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఈ సంఘటన వాహనాల నంబర్ల పట్ల కొందరికున్న అపారమైన అభిమానాన్ని, ప్రత్యేకమైన గుర్తింపు పొందాలనే తపనను తెలియజేస్తోంది. ఒక సాధారణ లోహపు నంబర్ ప్లేట్‌కు ఇంత భారీ మూల్యం చెల్లించిన ఆ వ్యక్తి ఎవరో, అతను ఏ విలాసవంతమైన వాహనం కోసం ఈ నంబర్‌ను కొనుగోలు చేశాడో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఏది ఏమైనప్పటికీ, ఈ వేలం పాట దేశవ్యాప్తంగా ఫ్యాన్సీ నంబర్ల క్రేజ్‌ను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది.

# అదరగొట్టేసిన శంషాబాద్ ఎయిర్ పోర్టు.. తాజా రికార్డు ఇదే




**శంషాబాద్ :**దేశంలోని ప్రధాన విమానాశ్రయాలతో పోటీ పడుతోంది శంషాబాద్ ఎయిర్ పోర్టు. అంతేకాదు.. అంతకంతకూ దూసుకెళుతున్న ఈ ఎయిర్ పోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో మహా జోరును ప్రదర్శించింది. ప్రయాణికుల రాకపోకల్లో సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేస్తూ.. చరిత్రను స్రష్టిస్తోంది. దేశంలోని అగ్రశ్రేణి ఎయిర్ పోర్టుల కంటే మిన్నగా ఫెర్ ఫార్మ్ చేస్తుంది.గత ఆర్థిక సంవత్సరం (1 ఏప్రిల్ 2024 - 31 మార్చి 2025)లో ఏకంగా 15.20 శాతం వృద్ధిసాధించి.. మిగిలిన అగ్రశ్రేణి ఎయిర్ పోర్టుల కంటే మిన్నగా నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.13 కోట్ల మంది ప్రయాణికులు ఈ ఎయిర్ పోర్టు నుంచి రాకపోకలు సాగించారు. ఇదే రద్దీ కంటిన్యూ అయితే.. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల ప్రయాణికుల మార్కును దాటేయటం ఖాయమంటున్నారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో చివరి మూడునెలలు (జనవరి - మార్చి) దేశీయ.. అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు అరుదైన ఘనతను సాధించింది. ఇక్కడి నుంచి నెలకు గరిష్ఠంగా 20 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు సాధారణంగా.అందుకు భిన్నంగా మూడు నెలల్లో ఏకంగా 74 లక్షల మంది ప్రయాణించటం ద్వారా సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేసింది.జనాభాలో హైదరాబాద్ కంటే ఎక్కువగా ఉండే.. చెన్నై.. కోల్ కతా నగరాల కంటే ఎక్కువ రద్దీ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఉండటం విశేషం. అంతేకాదు.. రోజువారీ గరిష్ఠ ప్రయాణికుల రికార్డును కూడా బద్ధలు కొట్టేసింది. సాధారణంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు గరిష్ఠ ప్రయాణికులు సంఖ్య రోజులో 75 వేలు. అయితే.. జనవరి 18న ఆ రికార్డును బ్రేక్ చేస్తూప. ఏకంగా 94 వేల మంది ప్రయాణికులు ఒక్కరోజులో ప్రయాణించటం విశేషం.ఆసక్తికరమైన మరో అంశం ఏమంటే.. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు మాత్రమేకాదు.. మహారాష్ట్ర.. కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు తమ విదేశీ ప్రయాణాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టును ఎంచుకోవటం విశేషం. ఈ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు ఎక్కువగా వెళ్లే ప్రాంతాల్ని చూస్తే.. దుబాయ్.. దోహా.. అబుదాబి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. దుబాయ్ కు నెలకు 93 వేల మంది.. దోహాకు నెలకు 42 వేల మంది .. అబుధాబీకి నెలకు 38 వేలు.. జెడ్డాకు నెలకు 31 వేలు.. సింగపూర్ కు నెలకు 31 వేల మంది ప్రయాణికులు ట్రావెల్ చేస్తున్నట్లుగా వెల్లడైంది.

# ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని.. 26 మంది అమ్మాయిలను నమ్మించి



**రాజమండ్రి :**ఫొటోలతో యువతులకు బురిడీ కొట్టాడు ఓ యువకుడు. ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని ఏకంగా 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి ఘరానా మోసం చేశాడు. అంతేకాక వారి వద్ద రూ. కోట్ల డబ్బును దండుకున్నాడు. అయితే నిందితుడ్ని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. దీంతో ఆ నిందితుడి లీలలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి.మ్యాట్రీమోనియల్‌వెబ్‌సైట్స్ లో పెళ్లి పేరుతో యువకుడి ఘరానా మోసం బయటపడింది. పెళ్లి పేరుతో మ్యాట్రిమోనియల్‌వెబ్‌సైట్స్ అడ్డంపెట్టుకుని ఏకంగా 26 మంది యువతులను మోసం చేశాడు. వారి వద్ద నుంచి రూ.కోట్ల డబ్బుతో ఉడాయించాడు. అతడిని జూబ్లీహిల్స్?పోలీసులు పట్టుకున్నారు. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఏపీలోని రాజమండ్రికి చెందిన వంశీకృష్ణ ద్వారా తనకు పరిచయం అయి.. తన పెళ్లి పేరుతో మోసం చేసాడని ఓ ప్రైవేటు వైద్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వంశీకృష్ణను అరెస్ట్ చేశారు. అయితే విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. వంశీకృష్ణ తన ప్రొఫైల్ ఫోటోగా యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫొటోను వాడి యువతులను నమ్మించి మోసం చేసినట్లు తేలింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ఆ రెండు ఫోన్లు సంచలనం



**హైదరాబాద్:**రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6 గా ఉన్న ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావు ఇవాళ మరోసారి సిట్ విచారణను ఎదుర్కోన్నారు. విచారణలో శ్రవణ్ రావు వినియోగించిన రెండు ఫోన్లు కీలకం కానున్నాయి. ఇప్పటికే శ్రవణ్ రావు రెండు సార్లు సిట్ విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో భాగంగా గత ఎన్నికల సందర్భంగా శ్రవణ్ రావు వాడిన ఫోన్లను స్వాధీనం చేయాలని సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రెండోసారి సిట్ విచారణకు హాజరైన శ్రవణ్ రావు ఓ పాత తుప్పు పట్టిన ఫోన్ ఇచ్చారు. ఆ తుప్పు పట్టిన ఫోన్‌ను చూసిన విచారణ అధికారులు విస్మయానికి గురయ్యారు. సుప్రీంకోర్టు స్పష్టంగా సిట్ విచారణకు సంపూర్ణంగా సహకరించాలని ఆదేశించినా శ్రవణ్ రావు సహకరించకపోవడంపై సిట్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తాము అడిగిన రెండు సెల్ ఫోన్లతో పాటు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానంతో ఈనెల 8వ తేదీన మరోసారి విచారణకు హాజరు కావాలని ఈమేరకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చింది. దీంతో ఇవాళ ఆయన సిట్ ఎదుట హాజరు కానున్నారు.అయితే.. ఈ కేసులో ఇప్పటికే భుజంగరెడ్డి, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న అరెస్టు అయి బెయిల్ పై విడుదలయ్యారు. కేసు తెర మీదకు రాగానే శ్రవణ్‌రావు విదేశాలకు పరారయ్యారు. దీంతో ఆయన స్వదేశానికి వచ్చి విచారణకు హాజరై పోలీసులకు సహకరించాలని సుప్రీం కోర్టు ఆదేశించడంతో ఆయన జూబ్లీహిల్స్ ఠాణాకు వచ్చారు.అయితే ఫోన్ ట్యాపింగ్ కోసం పరికరాలు ఎవరు సమకూర్చారు, సర్వర్ కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేశారు, ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారు అనే కోణాల్లో సిట్ శ్రవణ్‌రావును విచారించింది. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు హాజరు కావాలని పోలీసులు సూచించారు. దీంతో ఇవాళ ఆయన సిట్ హాజరు కానున్నారు.

# రాజాసింగ్ పై బీజేపీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం



**హైదరాబాద్ :**బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై బీజేపీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా రాజాసింగ్ చేస్తున్న వ్యాఖ్యల పైన హైకమాండ్ ఆరా తీసింది. కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ చేసిన కామెంట్స్ పైన ఫిర్యాదులు అందాయి. దీంతో, అసలు రాజాసింగ్ వ్యాఖ్యల పైన నివేదిక కోరినట్లు సమాచారం. పార్టీలో నిర్ణయాల పైన చేస్తున్న వ్యాఖ్యల పైన హైకమాండ్ ఆగ్రహంగా ఉందని తెలుస్తోంది. దీంతో, రాజాసింగ్ పైన తమ నిర్ణయం ప్రకటించేందుకు బీజేపీ నాయకత్వం సిద్దమైనట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శైలి పైన పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినాయకత్వం క్రమశిక్షణ చర్యలు ప్రకటించేందుకు రంగం సిద్దమైంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి నివేదిక కోరినట్లు పార్టీ నేతల సమాచారం. రాజాసింగ్ కొంత కాలంగా చేస్తున్న వ్యాఖ్యలు.. చోటు చేసుకుంటున్న పరిణామాల పైన పూర్తి నివేదిక రూపంలో పంపినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీలో ఉన్న గ్రూపులు... ఎవరు సీఎంగా ఉంటే వారిని పార్టీలోకి నొందరు నేతలు రహస్యంగా కలుస్తున్నారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేసారు. తాజాగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్‌రావును ప్రకటించడంపై రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో వివాదాస్పదంగా మారాయి.కేంద్ర మంత్రి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు భావిస్తున్నారు. రాజాసింగ్ వ్యాఖ్యల కారణంగా పార్టీ ఇమేజ్ డామేజ్ అవుతుందని కొందరు నేతలు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో, రాజాసింగ్ పై పార్టీ నాయకత్వం సూచన మేరకు రాష్ట్ర నేతలు నివేదిక పంపారు.ఈ నివేదిక ఆధారంగా హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్టీ సీనియర్ ఎమ్మెల్యేగా రాజాసింగ్ అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ పదవి ఆశించారు. అయితే, పార్టీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని నియమించారు. అప్పటి నుంచి గుర్రుగా ఉన్న రాజాసింగ్ పార్టీలో పరిణామాల పైన ఓపెన్ గానే మండిపడుతున్నారు. దీంతో, ఇప్పుడు రాజాసింగ్ విషయం లో పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# చర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**చర్లపల్లి :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుందీ సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధారపడుతుంటారు.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.ఇప్పుడు తాజాగా మరో ప్రత్యేక



రైలు సర్వీసును ప్రకటించారు అధికారులు. పచర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ వేసవి సీజన్ పొడవునా అంటే మే 31వ తేదీ వరకు ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. చర్లపల్లి నుంచి తిరుపతికి మొత్తం 16 రైలు సర్వీసులు రాకపోకలు సాగించనున్నాయి.ఈ నెల 11వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, ఆదివారాలు అంటే- ఏప్రిల్ 13, 18, 20, 25, 27, మే 2, 4, 9, 11, 16,18, 23, 25, 30 తేదీల్లో రాత్రి 9: 35 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07017 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 10:10 నిమిషాలకు తిరుపతికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఈ నెల 12వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ప్రతి ఆది, మంగళవారాలు అంటే- 14, 19, 21, 26, 28, మే 3, 5, 10, 12, 17, 19, 24, 26, 31 తేదీల్లో సాయంత్రం 4:40 నిమిషాలకు తిరుపతి నుంచి బయలుదేరే నంబర్ 07018 నంబర్ ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 7: 10 నిమిషాలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది.మల్కాజ్‌గిరి, కాచిగూడ, ఉందానగర్, షా ద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట మీదుగా ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.

# యువకుల మధ్య ఘర్షణ జిమ్ ట్రైనర్ మృతి



**మేడిపల్లి, ఏప్రిల్ 8 :** ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణలో జిమ్ ట్రైనర్, యువకుడు తీవ్రంగా గాయపడి మృతిచెందిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సాయికిషోర్ అనే వ్యక్తి జిమ్ ట్రైనర్ గా నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 8గంటల సమయంలో చంటి అనే పాత స్నేహితుడితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు జిమ్ వద్దకు వచ్చి జిమ్ లో ఉపయోగించే డంబెల్స్ తో విచక్షణారహితంగా దాడి చేశారు. అ దాడిలో తీవ్రంగా గాయపడిన సాయికిషోర్ ను బోడుప్పల్ లేని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సాయికిశోర్ ఇవాళ ఉదయం మృతిచెందాడు. మృతుడి సోదరుడు కిరణ్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# మోడీ రాక వేళ అమరావతికి మరో గుడ్ న్యూస్

**అమరావతి:**ఏపీ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతికి వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు వీలుగా టెండర్ల ప్రక్రియ సాగుతోంది. త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి. అదే సమయంలో ప్రపంచ బ్యాంక్ నుంచి వచ్చిన రుణం రూ.4285 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఇదే క్రమంలో అమరావతికి కేంద్రం నుంచి మరో గుడ్ న్యూస్ లభించింది.అమరావతిలో త్వరలో కేంద్ర విదేశాంగ శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు కానుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఇవాళ వెల్లడించారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాస్ట్ పోర్ట్ కార్యాయాలన్నీ ఆధునీకరణతో కార్పొరేట్ ఆఫీసులుగా తయారు అవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ సహకారంతో ఏపీ కూడా అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఇదే క్రమంలో విదేశాంగ శాఖ ప్రాంతీయ కార్యాలయం కూడా రాబోతోందన్నారు.విజయవాడలో ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రం, రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ తో కలిసి కేశినేని చిన్ని ఇవాళ ప్రారంభించారు. పాస్ పోర్ట్ తీసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా ప్రాంతీయ పాస్ పోర్ట్ కేంద్రాన్ని తీర్చిదిద్దిన రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్షను ఆయన కొనియాడారు. వైజాగ్ లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం వుండటంతో పాస్ పోర్ట్ జారీ కావటంలో ఆలస్యం జరిగేదని, ఇకపై ఆలస్యం ఉండదని, వారం పదిరోజుల్లో పాస్ పోర్ట్ జారీ అవుతుందన్నారు.వైజాగ్ తో పాటు విజయవాడ లో కూడా పాస్ పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రావటం ఈ ప్రాంతం ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కేశినేని తెలిపారు. పాస్ పోర్ట్ కోసం ప్రతి రోజు 600 నుంచి 2000 మంది దరఖాస్తు చేసుకుంటున్నారని



తెలిపారు. ప్రతి సంవత్సరం 3లక్షల పాస్ పోర్టులు ఈ కార్యాలయం నుంచే మంజూరు అవుతున్నాయన్నారు. అమరావతిలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభానికి లైన్ క్లియర్ చేసిన ప్రధాని మోడీ, సీఎం కు ఎంపీ కేశినేని ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటర్, పదో తరగతి ఫలితాల పై కీలక నిర్ణయం

**అమరావతి:**ఇంటర్మీడియట్ .. పదో తరగతి ఫలితాల వెల్లడి పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకేసారి ప్రకటించనున్నారు. తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఏపీలోనూ ఇంటర్, పదో తరగతి ఫలితా ల విడుదల పైన విద్యా శాఖ కసరత్తు చేస్తోంది.24న ఇంటర్ ఫలితాలుతెలంగాణలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరిగాయి. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తయ్యింది. అయితే, మార్కుల నమోదు పాటు సాంకేతికంగా ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ



నెల 24న ఫలితాలను వెల్లడించాలని బోర్డు నిర్ణయించింది. ఫలితాల కోసం వెబ్‌సైట్లలో సంప్రదించాలని ఇంటర్ బోర్డు సూచించింది. ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు బోర్డు వివరించింది.పదో తరగతి సైతంరెండు తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి.. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. అధికారుల ప్రణాళికలు అన్నీ అనుకున్నట్టే జరిగితే ఈ నెల చివరి వారంలో ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదలవుతాయి లేదంటే మే తొలి వారం లో రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. ఈ నెలాఖరులో ఏపీ పదో తరగతి ఫలితాల కోసం విద్యార్థులు వాట్సాప్ నెంబర్ 9552300009 లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి తేనున్నారు. అదే విధంగా తెలంగాణలో కూడా ఏపీలో లాగే పదో తరగతి పరీక్షా ఫలితాలు

ఈ నెలాఖరు కల్లా వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ లో పొందు పేర్చనున్నారు.

# రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు: డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆనంద్

**మద్దూరు, ఏప్రిల్ 8 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల కోసం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. సన్న బియ్యం పంపిణీతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలోని ఒక రేషన్ దుకాణంలో ఒక లబ్ధిదారుడు రేషన్ బియ్యం బస్తా ఇంటికి తీసుకుపోయి పరిశీలించి దొడ్డు బియ్యం ఉందని గమనించి తిరిగి రేషన్ షాపుకి తీసుకువచ్చి సన్న బియ్యం బస్తా తీసుకెళ్లాడు. లబ్ధిదారులు రేషన్ బియ్యం కోసం వెళ్తే అక్కడ సన్న బియ్యం, దొడ్డు బియ్యం మిక్సింగ్ అయి రావడం జరిగింది. దొడ్డు బియ్యం వస్తున్నదని ప్రశ్నించగా.. దొడ్డు బియ్యం వస్తే పై అధికారులు పక్కన పెట్టమన్నారని రేషన్ డీలర్ తెలిపారు. సన్న బియ్యంలో దొడ్డు బియ్యం వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంరాష్ట్ర ప్రభుత్వం అక్రమ రేషన్ బియ్యంకు అడ్డుకట్ట వేయడానికి సన్న బియ్యం పంపిణీ



చేస్తున్నారని అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం %-% ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆనంద్ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అవసరాల కోసం వినియోగించాలని, విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా పీడీఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు, విక్రయిచినట్లు గుర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వారి రేషన్ కార్డు తొలగిస్తామని హెచ్చరించారు. లబ్ధిదారులకు ఇచ్చే రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ దుకాణంకు బియ్యం లోడ్ వచ్చినపుడు సన్న బియ్యంలో దొడ్డు బియ్యం పొరపాటున వస్తే వెంటనే స్థానిక తహసీల్దార్, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీ ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీలకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పతనం నుంచి లాభాల బాటలోకి



**ముంబాయి :** స్టాక్ మార్కెట్లో నిన్న అధ:పాతాళానికి వెళ్ళి కోట్ల రూపాయలు కరిగిపోయాయి. భారత స్టాక్ మార్కెట్ ఈ ఏడాదిలో రెండవ అతిపెద్ద పతనాన్ని చూసింది.కానీ ఈరోజు ఉదయానికి పరిస్థితి అంతా మారిపోయింది. నష్టాల్లో ఉన్న సూచీలు ఈరోజు మార్కెట్ ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ 1100 (1.60%) పాయింట్లకు పైగా లాభంతో 74,300 స్థాయిలో ట్రేడవుతోంది. అదే సమయంలో, నిఫ్టీ కూడా దాదాపు 400 (1.70%) పాయింట్లు పెరిగి 22,550 స్థాయిలో ట్రేడవుతోంది.

సెన్సెక్స్లోని అన్ని స్టాక్స్ అంటే 30 స్టాక్స్ లాభాల్లో పయనిస్తున్నాయి. ముఖ్యంగా మెటల్, ఆటో షేర్లు బాగా లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఆసియా మార్కెట్లలో పెరుగుదల వల్లనే భారతీయ మార్కెట్ లాభాలు చూస్తోందని నిపుణులు చెబుతున్నారు.

ఆసియా మార్కెట్లలో.. జపాన్ నిక్కీ ఇండెక్స్ దాదాపు 6% పెరిగింది. అలాగే హాంకాంగ్ ఇండెక్స్ కూడా 2% పెరిగింది. వీటితో పాటూ అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్లో ట్రేడవుతున్న నిఫ్టీ కూడా 1.5% పెరిగింది. ఇది మార్కెట్లో అప్ట్రెండ్ను సూచిస్తుంది. అలాగే నిఫ్టీ 50, సెన్సెక్స్ చార్టులు ఓవర్సోల్డ్ స్థాయిలను చూపుతున్నాయి. ఇది షార్ట్-కవరింగ్ , కొత్త కొనుగోళ్లకు దారితీస్తుందని మార్కెట్ నిపుణులు

# అద్వితీయంగా బ్రహ్మోత్సవాలు

**తిరుమల :**శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా ఆరంభం అయ్యాయి. ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తోన్నారు. ప్రతీరోజు కోదండరాములవారు వేర్వేరు అవతారాలతో భక్తులకు దర్శనం ఇస్తోన్నారు.వటపత్రశాయి అలంకారంలో..బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో కోదండరామస్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 7:30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల మధ్య స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. వందలాద మంది భక్తులు అడుగడుగున కర్పూర హారతులు పట్టారు. స్వామివారిని దర్శించుకున్నారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఒంటిమిట్టలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జ్



మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి ఎం రామ్ ప్రసాద్ రెడ్డి, పలువురు తిరుమల తిరుపతి దేవస్థానం, జిల్లా అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర విభజన అనంతరం దేవాదాయ శాఖ నుండి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీలో విలీనం చేశారని గుర్తు చేశారు. అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు.ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా తెలిపారు.

# ఫుల్ ఖుషీలో బెంగళూరు ఫ్యాన్స్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఆర్సీబీ 2025 ఐపీఎల్ సీజన్‌ని అద్భుతంగా స్టార్ట్ చేసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఓడిపోయింది. ఆరు పాయింట్లతో టేబుల్‌లో మూడో ప్లేస్‌లో ఉంది. చాలా సంవత్సరాలుగా కొంతమంది స్టార్ ప్లేయర్‌లపైనే అతిగా ఆధారపడిన ఆర్?సీబీ ఇప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తోంది. బలమైన జట్టును నిర్మించి, టీమ్‌ని అద్భుతంగా నడిపిస్తున్న కెప్టెన్ రజత్ పటీదార్‌కే ఈ క్రెడిట్ దక్కుతుంది. అలానే ఓ అరుదైన రికార్డును పటీదార్ సొంతం చేసుకున్నాడు. ఆర్?సీబీ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో గ్రాండ్ విక్టరీలు అందుకుంది. టాప్ టీమ్‌లు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ ని హెూమ్ గ్రౌండ్‌లో ఓడించింది. వరుసగా ఈడెన్ గార్డెన్స్, చెపాక్ వాంఖడేలో అద్భుత విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో మరే ఇతర కెప్టెన్ కూడా ఒకే సీజన్‌లో ఇలా చేయలేక పోయాడు. అరుదైన ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా పటీదార్ నిలిచాడు.ఐపీఎల్‌లో ఒకే సీజన్‌లో రెండు జట్లు మాత్రమే తమ సొంత స్టేడియంలలో %ఖఖ=, జూఖ, వీ×%లను ఓడించాయి. మొదట పంజాబ్ కింగ్స్ (గతంలో కింగ్స్ %శ×% పంజాబ్ ) 2012లో ఈ ఘనత అందుకుంది. అయితే ఆ జట్టు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ హస్సీ నేతృత్వంలో ఓడించింది. తాజాగా ముంబయిపై ఆర్?సీబీ



వాంఖడేలో గెలవడంతో అరుదైన రికార్డు అందుకున్న ఏకైక కెప్టెన్‌గా పటీదార్ నిలిచాడు. సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పటీదార్ కేవలం 32 బంతుల్లో 64 పరుగులు చేశాడు. అద్భుతమైన బ్యాటింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ సమయంలో అతడు తన బౌలర్లకు అవార్డును అంకితం చేశాడు.పటీదార్ మాట్లాడుతూ, 'ఇది అద్భుతమైన మ్యాచ్. బౌలర్లు చూపిన ధైర్యం అద్భుతం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ అవార్డు బౌలింగ్ యూనిట్‌కే చెందుతుంది. ఈ మైదానంలో బలమైన బ్యాటింగ్ జట్టును ఆపడం అంత సులభం కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ ప్లాన్స్‌ని పక్కాగా అమలు చేశారు. ముఖ్యంగా చివరి ఓవర్‌లో కృనాల్ బౌలింగ్ అద్భుతంగా ఉంది.' అని చెప్పాడు.



## పాటీదార్‌పై గావస్కర్ ప్రశంసలు

2025 ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటివరకు ఆడిన నాలుగింట్లో మూడో విజయం నమోదు చేసుకుంది. కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా లెజెండరీ సునీల్ గావస్కర్ ఆర్సీబీ కెప్టెన్? పాటీదార్?పై ప్రశంసలు కురిపించాడు. మైదానంలో అతడు ప్రశాంతంగా జట్టును నడిపించడం ఆర్సీబీ విజయాలకు ఓ కారణమని అభిప్రాయపడ్డాడు.'ఓ కెప్టెన్?గా పాటీదార్?కు జట్టులో పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ జట్టు 17ఏళ్లుగా టైటిల్ సాధించలేకపోయింది. అయితే మ్యాచ్?లు గెలవాలంటే ఏం చేయాలో వాళ్లకు ఇప్పుడు అర్థం అయ్యింది. ప్రశాంతంగా ఉండే కెప్టెన్?తోపాటు టీమ్?లోని మిగతా సభ్యులు కూడా తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు' అని ఓ స్పోర్ట్స్? పాడ్?కాస్ట్?లో గావస్కర్ పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో తొలి మ్యాచ్?లో కోల్?కతాపై విజయం సాధించిన ఆర్సీబీ, తర్వాత చెన్నైని చెపాక్?లో చిత్తు చేసింది. 17ఏళ్ల తర్వాత చెన్నైని తమ సొంతగడ్డపై ఆర్సీబీ ఓడించడం విశేషం. ఆ తర్వాత హెూం గ్రౌండ్?లో గుజరాత్?తో ఓటమి ఎదురైనా, తాజాగా వాంఖడే వేదికగా ముంబయిపై విజయంతో మళ్లీ గెలుపు బాట పట్టింది. అయితే వాంఖడేలో ముంబయిపై ఆర్సీబీ నెగ్గడం గత ఆరు మ్యాచ్?ల తర్వాత ఇదే తొలిసారి.



## ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్

ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన చాలా బాగుంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉంది. ఇంతలో ఐసీసీ శ్రేయస్ అయ్యర్ పేరును ఒక ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డు కోసం శ్రేయస్ అయ్యర్ మరో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో పోటీ పడుతున్నాడు. అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించబడే ప్లేయర్ కు ఈ గౌరవం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియా విజయం కీలకపాత్ర పోషించాడు. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తూ శ్రేయర్ అయ్యర్ చాలా పరుగులు చేసి జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఈ టోర్నమెంట్‌లో మార్చి నెలలో శ్రేయస్ అయ్యర్ మొత్తం 172 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ సగటు 57.33 కాగా.. అతను 77.47 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. టోర్నమెంట్ అంతటా అపజయం లేకుండా నిలిచింది. ఈ విజయంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర చాలా ఉంది. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసీసీ శ్రేయస్ అయ్యర్ ను మార్చి నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ చేసింది. శ్రేయస్ తో పాటు న్యూజిలాండ్ కు చెందిన జేకబ్ డఫీ, రచిన్ రవీంద్ర కూడా నామినేట్ అయ్యారు. మరో వైపు మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్(అమెరికా), జార్జియా వాల్(ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్‌ల్యాండ్(ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.శ్రేయస్ అయ్యర్‌తో పాటు మార్చి నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు న్యూజిలాండ్ కు చెందిన ఇద్దరు ఆటగాళ్లను కూడా ఐసీసీ నామినేట్ చేసింది. మొదటి స్థానంలో రచిన్ రవీంద్ర ఉన్నాడు. రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. తన జట్టును ఫైనల్స్ కు తీసుకెళ్లడంతో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్ర 50.33 సగటుతో, 106.33 స్ట్రైక్ రేట్ తో 151 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర 3 వికెట్లు కూడా తీసుకున్నాడు.మరో ఆటగాడు జేకబ్ డఫీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు కానీ పాకిస్థాన్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటించింది. రెండు జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ జరిగింది. ఈ సిరీస్ ను న్యూజిలాండ్ 4-1 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్ లో జేకబ్ డఫీ 13 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో జేకబ్ డఫీ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ 1 బౌలర్ అయ్యాడు. ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లలో శ్రేయస్ అయ్యర్, రచిన్ రవీంద్ర, జేకబ్ డఫీలలో ఒకరిని ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించనుంది. ఐసీసీ ఓటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. విజేతల పేర్లు వచ్చే వారం ప్రకటిస్తారు.

# స్పోర్ట్స్



## విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం

### అజింక్యా రహానే కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. ఇది చాలా టైట్ గేమ్ అని, విజయం కోసం ఆఖరి వరకు పోరాడమని తెలిపాడు.'ఇది చాలా టైట్ గేమ్. టాస్ సందర్భంగా నేను చెప్పినట్లే 40 ఓవర్ల పాటు పిచ్ ఒకేలా ఉంది. విజయం కోసం మేం సాయశక్తులా ప్రయత్నించాం. ఇదో గొప్ప మ్యాచ్. కేవలం 4 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. 230 ప్లస్ రన్స్ చేజ్ చేస్తున్నప్పుడు వికెట్లు కోల్పోవడం అత్యం సహజం.'అని రహానే తెలిపాడు.అయితే తమ ప్రధాన స్పిన్నర్లు అయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడిగా బౌలింగ్ చేయకపోవడమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందని రహానే అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు ఇది అత్యుత్తమైన వికెట్. అయితే మేం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాం. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రించాం. సునీల్ నరైన్ బంతితో కాస్త ఇబ్బంది పడ్డాడు. సాధారణంగా సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తారు. కానీ బౌలర్లకు ఇది కఠినమైన పిచ్.'అని రహానే చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రతి, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.

## పాక్ జట్టుపై మాజీల విమర్శలు

పాకిస్థాన్ క్రికెట్ కు గడ్డు కాలం నడుస్తోంది. అన్ని ఫార్మాట్లలో వరుస ఓటములతో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. జట్టు ప్రక్షళన చేస్తోన్న కూడా, ఆటగాళ్లను మారుస్తోన్న కూడా ఫలితం దక్కట్లేదు. టీ20 వరల్డ్ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చెత్త ప్రదర్శన చేసిన ఆ జట్టు.. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడిన టీ20, వన్డే సిరీస్‌లోనూ ఘోర పరాజయాన్ని అందుకుంది. దీంతో సొంత దేశ క్రికెట్ మాజీలే.. పాక్ జట్టుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ జట్టు ఫ్లాప్ షోను ఉద్దేశిస్తూ.. మరోసారి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీపై ప్రశ్నల వర్షం కురిపించాడు పాక్ మాజీ క్రికెటర్ బాసత్ అలీ. ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క ఫ్రంట్ లైన్ స్పిన్నర్‌తో ఆడటం ఏంటని ప్రశ్నించాడు. ప్రస్తుత కోచ్ ఆకిబ్ జావేద్‌ను.. తన బాధ్యతల నుంచి తప్పించాలని పేర్కొన్నాడు. "సెలక్షన్ కమిటీ రిజైన్ చేయాలి. వారికి జట్టును ఎలా తీర్చిదిద్దాలో, జట్టు కూర్పును ఎలా సెట్ చేయాలో తెలీదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇప్పటి వరకు ఫ్లాప్ షో చేస్తూనే ఉన్నారు. టమాటాలు అమ్ముకునే వారికి కూడా మీ కన్నా ఎక్కువ పరిజ్ఞానమే ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్నర్లను ఎందుకు తీసుకోలేదని వారు కూడా అడుగుతున్నారు" అని బాసత్ అలీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఇదే సమయంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతోన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. పీసీబీ ఛైర్మన్ పదవి నుంచి తప్పుకుంటారని వార్తలు వస్తోన్నాయి. తాజాగా ఈ విషయమై పీసీబీ స్పందించింది. అందులో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేసింది.

# రోహిత్‌కు అరుదైన గౌరవం

భారత్ క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిచాడు. మహేంద్రసింగ్?? ధోనీ తర్వాత ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. వరుసగా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గాడు. దాదాపుగా 15ఏళ్లుగా భారత్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్ అనేక విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు టీమ్‌ఇండియాతోపాటు అటు ముంబయి క్రికెట్?లోనూ రోహిత్ తనదైన ముద్ర వేశాడు. ఈ నేపథ్యంలో క్రికెట్?కు అందించిన సేవలకుగానూ ముంబయి క్రికెట్ అసోసియేషన్ రోహిత్?కు అరుదైన గౌరవం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ముంబయిలో ప్రఖ్యాతిగాంచిన వాంఖడే స్టేడియంలోని ఓ స్టాండ్?కు కెప్టెన్ రోహిత్ శర్మ పేరు పెట్టాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్?గా ముంబయి అసోసియేషన్ కౌన్సిల్ మీటింగ్? జరిగింది. ఈ సమావేశంలోనే స్టేడియంలోని ఓ స్టాండ్?కు ప్రముఖుల పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయట. అందులో రోహిత్ శర్మ పేరు కూడా ఉందని టాక్. క్లబ్ మెంబర్లు కూడా రోహిత్ పేరునే దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. దీనిపై ఏప్రిల్ రెండో వారంలో అధికారిక అనౌన్స్?మెంట్ రానుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే వాంఖడేలో హిట్?మ్యాన్ పేరిట ఓ స్టాండ్? చూసే ఛాన్స్ ఉంది. స్టేడియంలో దాదాపు అన్ని స్టాండ్లకు పలువురు మాజీలు, ప్రముఖుల పేర్లు పెట్టారు. దీంతో ప్రస్తుతం ప్రెసిడెంట్ బాక్స్?కు పైన ఉన్న గ్రాండ్ స్టాండ్?కు రోహిత్ శర్మ పేరు పెట్టే అవకాశం ఉంది. కాగా, వాంఖడేలో ఇప్పటికే పలువురి పేర్లు ఆయా



స్టాండ్లకు ఉన్నాయి. ఈస్ట్ స్టాండ్?కు సునీల్ గావస్కర్, వెస్ట్? స్టాండ్?కు విజయ్ మర్చంట్, నార్త్ స్టాండ్?కు సచిన్ తెందూల్కర్, దిలీప్ వెంగ్?సర్కార్ పేర్లు ఉండగా, మీడియా గ్యాలరీ బాల్ ఠాక్రే పేరిట ఉంది. 2023 నవంబర్?లోనే ముంబయి క్రికెట్ అసోసియేషన్ సచిన్ లైఫ్? టైమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. నార్త్? గ్యాలరీకి సమీపంలో 22 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సచిన్ యాభై ఏళ్ల జీవితానికి నిదర్శనంగా ముంబయి అసోసియేషన్ ఈ విగ్రహాన్ని స్టేడియంలో ఉంచింది.

## విశ్వేజి



## ఈ నూనె జుట్టుకు రాసుకుంటే.. మీరు వద్దన్నా జుట్టు పెరుగుతుంది, గుంజినా కూడా ఊడదు

ఈ మధ్యకాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య జుట్టు రాలిపోవడం. జుట్టు అధికంగా రాలిపోవడం వలన చాలా మంది తమలోని ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతున్నారు. బయటికి కాన్ఫిడెంట్‌గా ఉండలేకపోతున్నారు. అలాంటి వ్యక్తులు చియా విత్తనాల నుంచి తీసే నూనె రాసుకుంటే అత్యద్భుతమైన ఫలితాలు వస్తాయి. వద్దన్నా జుట్టు పెరుగుతుంది. అలాగే రాలిపోవడం కూడా తగ్గిపోతుంది. అసలు ఈ నూనె వలన జుట్టుకు ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయనేది ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 1. బలమైన జుట్టు చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్ జుట్టుకు బలం కలిగిస్తుంది. డ్యామేజ్ అయిన జుట్టును ఈ నూనె లోపలి నుంచి వాటిని రిపేర్ చేస్తుంది. ఇది హెయిర్ ఫాలికల్స్‌ని బలంగా మార్చుతుంది, తద్వారా జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. "పిచ్చెక్కించే పచ్చి మామిడికాయ పచ్చడి.. రుచి నషాళానికి ఎక్కాల్సిందే, ఎలా చేసుకోవాలంటే?" 2. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చియా విత్తనాలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణను అందించి, కుదుళ్లను హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. హైడ్రేటెడ్ జుట్టు వల్ల హెయిర్ ఫాలికల్స్ డ్యామేజ్ కాకుండా ఉంటాయి, దీంతో జుట్టు బలంగా, మందంగా పెరుగుతుంది. "ఏడాది తర్వాత పవర్ ఫుల్ రాజయోగం..3 రాశులు నక్కతోక తొక్కబోతున్నారు" 3. కుదుళ్లకు మాయిశ్చర్ చియా విత్తనాలు జుట్టుకు తగిన మాయిశ్చర్‌ను అందిస్తాయి. ఈ నూనెను జుట్టుకు అప్లై చేసినప్పుడు, స్కాల్ప్‌కు మంచి పోషణ అందించి, జుట్టు తేమను నిలుపుతుంది. దీని వల్ల చుండ్రు సమస్య తగ్గిపోతుంది. అలాగే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టగలుగుతుంది. 4. యాంటీ ఆక్సిడెంట్లు " కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే" చియా విత్తనాల నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. తద్వారా, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది మరియు తెల్లవెంట్రుకల సమస్య రాకుండా చేస్తాయి. 5. కుదుళ్ల ఆరోగ్యం చియా విత్తనాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇది జుట్టుపై వచ్చే దురద మరియు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. తద్వారా జుట్టు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పవచ్చు. వీటితో పాటు అనేక రకాల ప్రయోజనాలను ఈ నూనె అందజేస్తుంది. టిప్స్: చియా విత్తనాల నూనెను జుట్టుకు నేరుగా అప్లై చేసి మసాజ్ చేయండి. దీనివల్ల బ్లడ్ సర్కులేషన్ మెరుగవుతుంది. చియా సీడ్ ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను జుట్టుకు అప్లై చేసి, 10-15 నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత తలస్నానం చేయండి. మీరు జుట్టుకు మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు. 2 టేబుల్ స్పూన్ చియా సీడ్స్ ఆయిల్ లో తేనె కలిపి అప్లై చేయండి. ఇది జుట్టు హైడ్రేషన్‌కు మేలు చేస్తుంది.

### ఈ ఐదు ఆరోగ్య సమస్యలు ఉంటే వేసవిలో

## పుచ్చకాయను తినొద్దు.. తింటే అంతే సంగతి!



వేసవి వచ్చిందంటే చాలు పుచ్చకాయ గుర్తుకువస్తుంది. ఎర్రగా, తియ్యగా ఉండే ఈ పుచ్చకాయను తినడం అందరికి చాలా ఇష్టం. వేసవి తాపాన్ని తగ్గించడంలో పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు. అందుకే చాలామంది వేసవిలో పుచ్చకాయను ఇష్టంగా తింటారు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొంతమంది పుచ్చకాయను తినకూడదు. ఎందుకంటే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పుచ్చకాయ మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి? కిడ్నీ సమస్యలు ఉన్నవారు శరీరంలో రక్త ప్రసరణ తగ్గితే .. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే.. లక్షణాలు ఇవే! కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం ఉత్తమం. ముఖ్యంగా డయాలసిస్ చేయించుకుంటున్నవారు లేదా కిడ్నీలు సరిగా పనిచేయని వారు పుచ్చకాయ తినకూడదు. ఎందుకంటే పుచ్చకాయలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో కిడ్నీలు పొటాషియంను సమతుల్యం చేస్తాయి. కానీ కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో అధిక పొటాషియం రక్తంలో పేరుకుపోతుంది. దీనివల్ల హైపర్‌కలేమియా అనే పరిస్థితి వస్తుంది. ఇది గుండె లయను దెబ్బతీస్తుంది ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు: పుచ్చకాయలో సహజ చక్కెరలు ఉంటాయి. మధుమేహం ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి లేదా పూర్తిగా మానుకోవాలి. పుచ్చకాయ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. మధుమేహం నియంత్రణలో లేనివారు పుచ్చకాయ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి సమస్యలు వస్తాయి. ఒకవేళ తినాలనుకుంటే, చిన్న ముక్క మాత్రమే తినాలి. ఇతర ఆహారాలతో కలిపి తినడం వల్ల చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. మీ ఆహార ప్రణాళికలో పుచ్చకాయను చేర్చుకునే ముందు మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం. జీర్ణ సమస్యలు ఉన్నవారు: కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ సెన్సిటివిటీ ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి. పుచ్చకాయలో ఫ్రక్టోజ్ అనే చక్కెర ఉంటుంది. ఇది కొంతమందికి జీర్ణం కావడం కష్టం. అలాగే పుచ్చకాయలో ఉండే కొన్ని సమ్మేళనాలు కూడా జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. మీకు తరచుగా జీర్ణ సమస్యలు ఉంటే, పుచ్చకాయను తినడం మానేసి చూడండి, మీ సమస్యలు తగ్గుముఖం పడితే, పుచ్చకాయ మీకు పడటం లేదని అర్థం చేసుకోవచ్చు. అలెర్జీలు ఉన్నవారు "రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి!" పుచ్చకాయ అలెర్జీలు చాలా అరుదు. కానీ కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మీకు ఇతర పండ్లకు అలెర్జీలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు జాగ్రత్తగా ఉండటం మంచిది. గుండె సమస్యలు ఉన్నవారు: గుండె సమస్యలు ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల రక్త పరిమాణం పెరుగుతుంది. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది. ముఖ్యంగా గుండె బలహీనంగా ఉన్నవారు లేదా గుండె వైఫల్యం ఉన్నవారు పుచ్చకాయను ఎక్కువగా తినకూడదు. మీ గుండె సమస్య తీవ్రతను బట్టి పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది మీ వైద్యుడు నిర్ణయిస్తారు. ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం లేదా మితంగా తినడం మంచిది. అయితే, ప్రతి ఒక్కరి శరీరం ఒక్కోలా ఉంటుంది. ఒకరికి సమస్య కలిగించిన ఆహారం మరొకరికి సమస్య కలిగించకపోవచ్చు. కాబట్టి, మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం. వారు మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది సరైన సలహా ఇవ్వగలరు.

### శరీరంలో రక్త ప్రసరణ తగ్గితే ..


## మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే.. లక్షణాలు ఇవే!



మన శరీరం ఒక అద్భుతమైన యంత్రం. ప్రతి అవయవానికి సక్రమంగా రక్తం సరఫరా అయితేనే అది సక్రమంగా పనిచేస్తుంది. రక్తం ద్వారానే కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. వ్యర్థాలు తొలగిపోతాయి. అయితే, జీవనశైలి మార్పుల వల్ల చాలామందిలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి, రక్త ప్రసరణ సరిగా లేనప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది. వాటిని గుర్తిస్తే సమస్య తీవ్రం కాకుండా నివారించవచ్చు. శరీరం చేసే హెచ్చరిక సంకేతాలు: పాదాలు, చేతులు చల్లగా ఉండటం: చలికాలంలో చేతులు, కాళ్ళు చల్లగా ఉండటం సహజమే. కానీ, ఎప్పుడూ చల్లగా ఉంటే రక్త ప్రసరణ సరిగా లేదని అర్థం. ముఖ్యంగా కాలి వేళ్లు నీలం రంగులోకి మారినా, తిమ్మిర్లు వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. నడిచేటప్పుడు కండరాలు పట్టేసినట్లు అనిపించడం, నొప్పి రావడం రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి ఒక సంకేతం. దీనిని "క్లాడికేషన్" అంటారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం వల్ల కండరాలకు తగినంత ఆక్సిజన్ అందక నొప్పి వస్తుంది. చర్మం రంగు మారడం: చర్మంపై నీలం లేదా ఊదా రంగు మచ్చలు కనిపించడం కూడా రక్త ప్రసరణ సమస్యకు సంకేతం. చర్మానికి తగినంత రక్తం అందకపోతే ఇలా జరుగుతుంది. గాయాలు త్వరగా మానకపోతే రక్త ప్రసరణ సరిగా లేదని అనుమానించాలి. రక్తం సరఫరా సరిగా లేకపోతే కణాలకు పోషకాలు అందవు. దీంతో పుండ్లు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. నపుంసకత్వం: పురుషుల్లో అంగస్తంభన సమస్యలు కూడా రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల వస్తాయి. అంతే కాకుండా జుట్టు రాలడం, గోళ్లు పెరగకపోవడం కూడా రక్త ప్రసరణ సమస్యలకు సంకేతాలు. తలకు, గోళ్లకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే ఇలా జరుగుతుంది. రక్త ప్రసరణ సరిగా లేకపోతే వచ్చే సమస్యలు: గుండె, మెదడు సమస్యలు: గుండెకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. మెదడుకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల పక్షవాతం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి. కాళ్ళకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కాలు తీసివేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చు. అంతే కాకుండా కిడ్నీలకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉంది. రక్త ప్రసరణ మెరుగుపరచుకోవడానికి చిట్కాలు: క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తినండి. కొవ్వు, ఉప్పు, చక్కెర తక్కువగా తీసుకోండి. ధూమపానం మానేయండి. ఈ ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుంది. బరువు అదుపులో ఉంచుకోండి. అధిక బరువు వల్ల రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. %ూశ్రీంశీ =ఝు% షుగర్ ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే ప్రమాదమా? ఒత్తిడి తగ్గించుకోండి. దీని వల్ల రక్తనాళాలు కుంచించుకుపోతాయి. యోగా, ధ్యానం వంటివి చేయండి. నీరు ఎక్కువగా తాగడం వల్ల రక్తం పలుచగా ఉంటుంది, ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మీ శరీరంలో పైన పేర్కొన్న సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. రక్త ప్రసరణ సమస్యలను ముందుగా గుర్తిస్తే తీవ్ర పరిణామాలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా రక్త ప్రసరణను మెరుగుపరచుకోవచ్చు, ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మార్కెట్

### శాంతించిన పసిడి.. తులంపై రూ.1,550 తగ్గుదల



న్యూఢిల్లీ : ఈక్విటీ మార్కెట్లతోపాటు బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర ఒకేరోజు రూ.1,500కి పైగా పడిపోయింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,550 తగ్గి రూ.91,450కి పరిమితమైనట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గతవారంలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం ధర రూ.93 వేల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం రూ.92 వేల దిగువకు పడిపోయింది. ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలడంతో మరోసారి ఆర్థిక మాంద్యం గుప్పిట్లోకి ప్రపంచ దేశాలు వెళ్లే అవకాశం ఉన్నదన్న ఆందోళనలు మదుపరులో నెలకొన్నాయని, ఫలితంగా విక్రయాలకు మొగ్గుచూపడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ ఉన్నతాధికారి సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్ పూర్తిగా దెబ్బతిన్నదని, వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులపై అమెరికా స్పష్టతనిచ్చే అవకాశం కోసం మదుపరులు వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారని చెప్పారు. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం ధర రూ.280 దిగి రూ.90,380గా నమోదైంది. వెండిది కూడా అదే దారి.. వరుసగా తగ్గుతూ వచ్చిన వెండి ధరలు సోమవారం కూడా భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో కిలో వెండి రూ.3,000 దిగొచ్చి రూ.92,500కి పరిమితమైంది. గత ఐదు సెషన్లలో వెండి రూ.10,500 తగ్గినట్టు అయింది. ఇటు హైదరాబాద్‌లో కిలోవెండి రూ.1.03 లక్షలుగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 10.16 డాలర్లు తగ్గి 3,027.20 డాలర్లకు పరిమితమవగా, వెండి 30.04 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

### నష్టాల నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు..

## 74వేల ఎగువన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నాటి నష్టాల నుంచి కోలుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. చైనా సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించడంతో వాణిజ్య యుద్ధం భయాల మధ్య మార్కెట్లు ఒక్కసారిగా భారీగా పతనమయ్యాయి. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల పవనాలతో మార్కెట్లు.. దేశీయ మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి. కిందటి సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 73,424.92 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 74,859.39 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరింది. చివరకు 1,089.18 పాయింట్లు లాభంతో 74,227.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,968 షేర్లు లాభపడ్డాయి. మరో 843 షేర్లు పతనం కాగా.. మరో 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, సిప్లా, భారత్ ఎలక్ట్రానిక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. పవర్ గ్రిడ్ నష్టపోయింది. క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ, రియాల్టీ, టెలికాం, మీడియా రెండు నుంచి 4శాతం వరకు పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.8 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ రెండుశాతం వరకు పెరిగాయి.

## భారత్‌లో 39శాతానికిపైగా బ్యాంకు ఖాతాలు మహిళల పేరిటే..!

### పొదుపులోనూ బెస్టే..!

భారతదేశంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో 39.2శాతం అకౌంట్స్ మహిళల పేరిట ఉన్నాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పట్టణ మహిళల కంటే గ్రామీణ ప్రాంతాల మహిళల సంఖ్యే ఎక్కువగా ఉన్నది. 42.2శాతం బ్యాంకు ఖాతాలు గ్రామీణ మహిళల పేరిట ఉన్నాయి. ఈ విషయాన్ని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024': సెలెక్టెడ్ ఇండికేటర్స్ అండ్ డేటా పేరుతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక భారత్‌లో లింగ ప్రాతిపదికన సమగ్ర చిత్రాన్ని చూపించింది. ఇందులో జనాభా, విద్య, ఆరోగ్యం, ఆర్థిక భాగస్వామ్యం, నిర్ణయాలు తీసుకోవడం వంటివాటికి సంబంధించిన సమగ్ర డేటా ఉన్నది. ఈ గణాంకాలను వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాల నుంచి సేకరించారు. ఈ డేటా ప్రకారం.. బ్యాంకు డిపాజిట్లలో మహిళల వాటా 39.7శాతంగా ఉన్నది. గ్రామీణ భారతదేశంలోని వారి భాగస్వామ్యం అత్యధికంగా ఉన్నది. ఇక్కడ ప్రతి రెండు ఖాతాల్లో దాదాపు ఒకటి మహిళ పేరుతో ఉంది. ఇంకా విశేషమేంటంటే.. బ్యాంకు ఖాతాల్లో మహిళల భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం. ఇక్కడ ఖాతాదారుల్లో వారి వాటా 42.2శాతంగా ఉన్నది.

# రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

## కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ

## మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం



అరకు : కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ-ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.. కానీ వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు.. వాలంటీ-ర్లకు సంబంధించి ఏ పేపర్ వర్క్ ప్రభుత్వం దగ్గర లేదు.. అసలు వాలంటీ-ర్ వ్యవస్థ ఉన్నట్లు- అధికారికంగా దాఖలాలే లేవు.. ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను మభ్యపెట్టారని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

## పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

# పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి

## సిఎం చంద్రబాబు సహా ప్రముఖుల సందేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు- పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

# విలక్షణ నటుడు ఎం. బాలయ్య

## నేడు జయంతి..వర్ధంతి సంద్భంగా

హైదరాబాద్ : టాలీవుడ్‌లో విలక్షణమైన నటుడు బాలయ్య. అమృతా ఫిలింస్ పతాకంపై ఆయన ఎన్నో చిత్రాలు నిర్మించారు. మంచి రచయిత, దర్శకుడిగా కూడా ఆయన పేరు సంపాదించు కున్నారు. ఏప్రిల్ 9న ఆయన పుట్టినరోజు కావడం..బాలయ్య పుట్టినరోజు నాడే తిరిగిరాని లోకాలకు వెళ్లడం విశేషం.. బాలయ్య పూర్తి పేరు మన్నవ బాలయ్య. 1930 ఏప్రిల్ 9న గుంటూరు జిల్లా అమరావతి సమీపంలోని వైకుంఠపురములో జన్మించారు. నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత ఇలా తన బహుముఖ ప్రజ్ఞతో చిత్రసీమకు సేవలందించారు. కథారచయితగా, దర్శకుడిగా, నటుడిగా బాలయ్య తెలుగు చిత్ర పరిశ్రమకుసుపరిచితుడు. సినీరంగంలో విభిన్న పాత్రలలో నటించి ప్రేక్షకులలో మంచి గుర్తింపు ఏర్పర చుకున్నాడు.1958లో వచ్చిన 'ఎత్తుకు పై ఎత్తు' సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన బాలయ్య దాదాపు 300 సినిమాల్లో నటించారు. బాలయ్య నటుడిగానే కాకుండా నిర్మాతగా, రచయితగా, దర్శకుడిగా పలు విభాగాల్లో పనిచేసి సినీరంగంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఈయన కథా రచయితగా 'ఊరికిచ్చిన మాట' సినిమాకు నంది అవార్డును అందుకున్నాడు. 1971లో అమృత అనే బ్యానర్‌ను స్థాపించి సూపర్ స్టార్ కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి వంటి స్టార్ హీరోల సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు. ఆయన తన బ్యానర్ లో 10 సినిమాలను నిర్మించాడు. చెల్లెలి కాపురం చిత్రానికి నిర్మాతగా నంది అవార్డు అందుకున్నాడు. ఆయన దర్శకత్వంలోనే వచ్చిన అన్నదమ్ముల కథ మంచి పేరు తెచ్చుకుంది. కృష్ణంరాజు హీరోగా నటించిన 'నిజం చెబితే నేరమా?' సినిమాతో ఈయన దర్శకుడిగా మెగా ఫోన్ పట్టాడు. 'పసుపు తాడు', 'పోలీస్ అల్లుడు' వంటి సినిమాలకు దర్శకత్వం వహించాడు. బాలయ్య కుమారుడు తులసీరామ్ కూడా కొన్ని చిత్రాల్లో కథానాయకుడిగా నటించాడు. 'మన్మధుడు' సినిమాలో నాగార్జునకు తాతగారిలా, మల్లీశ్వరీలో కత్రినాకైఫ్‌కు తాతగా, మిత్రుడు సినిమాలో బాలకృష్ణ తాతగా మనకు ఎక్కువగా గుర్తుండి పోయారు. చివరగా ఈయన వేణు తొట్టెంపూడి హీరోగా నటించిన 'రామాచారి' సినిమాలో ముఖ్యమంత్రి పాత్రలో నటించాడు.

# వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

## 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు

విజయవాడ : సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్నారు. ఏ-5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు-, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

## మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు

కడప : పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ-డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ-డీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక -టె-ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక -టె-ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్దాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ-డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు-న్నారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని, పులివెందులలో టీ-డీపీలో నెలకొన్న వర్గ, ఆధిపత్య పోరును చక్కదిద్దాలని అనుకుంటున్నారు.

# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

## నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం



కడప : ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే... రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహ రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి 18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్' అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

# అప్పులతో ఎంతకాలామీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ది చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

## హిందీ సినిమాలో మెయిన్ లీడ్.. ఆ ఆర్యోక్తిని నిజం చేస్తున్న అనన్య నాగళ్ల

ఇంట గెలిచి రచ్చ గెలవమనేది ఆర్యోక్తి. మన తెలుగమ్మాయి అనన్య నాగళ్ల ఆ మాటను నిజం చేస్తూ.. ముందు ఇంటను గెలిచి.. ఇప్పుడు రచ్చను గెలిచేందుకు సమాయత్తమవుతున్నది. మల్లేశం, వకీల్‌సాబ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న అనన్య.. ఆ తర్వాత ప్లేబ్యాక్, తంత్ర, పొట్టేల్, బహిష్కరణ(వెబ్ సిరీస్) వంటి ప్రాజెక్టులతో మంచి నటిగా కూడా కితాబులందుకున్నది. త్వరలో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రంగం సిద్ధం చేసుకుంది. ఏక్తా ఫిల్మ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై హిమ్మత్ లడుమోర్ నిర్మాణంలో ఓ విమన్ సెంట్రిక్ మూవీ చేస్తున్నది అనన్య నాగళ్ల. ఈ చిత్రానికి రాకేష్ జగ్గి దర్శకుడు. ఇందులో అనన్య ట్రైబల్ లేడీగా కనిపిస్తుందని సమాచారం. 'కాంత' అనే టైటిల్‌ను ఈ సినిమాకు పరిశీలిస్తున్నారు. ముంబయ్ హీరోయిన్లు టాలీవుడ్‌లో పాగా వేస్తున్న నేటి తరుణంలో ఓ తెలుగమ్మాయి బాలీవుడ్ సినిమాలో లీడ్ రోల్ చేయడం నిజంగా తెలుగువారందరికీ గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.




## తమన్నా 'ఓదెల 2' ట్రైలర్ రిలీజ్

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2021లో విడుదలైన "ఓదెల రైల్వే స్టేషన్" సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మొదటి భాగం కొనసాగింపుతో ఈ సినిమా రాబోతున్నట్లు అర్థమవుతుంది. తమన్నా ఇందులో నాగ సాధువుగా నటిస్తుంది. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.








## అఖిల్ బర్త్‌డే స్పెషల్.. 'లెనిన్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

కెరీర్‌లో ఒక్క బ్లాక్‌బస్టర్ హిట్ అయిన కొట్టాలని తెగ ఎదురుచూస్తున్నాడు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు అఖిల్. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడితో సినిమా చేస్తున్నాడు. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లెనిన్(%బావఅఖఅ%). ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా.. అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. నేడు అఖిల్ బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. గతాన్ని తరమటానికి పోతా.. మా నాయిన నాకో మాట సెప్పినాడు. పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాదిరా పేరు ఉండదు. అట్నే పోయేటప్పుడు ఊపిరి ఉండదు పేరు మాత్రమే ఉంటాది. ఈ పేరు ఎట్లా నిలబడాలి అంటే అంటూ పవర్‌ఫుల్‌గా సాగింది ఈ గ్లింప్స్. ఈ వీడియో చూస్తుంటే.. రూరల్ లవ్ డ్రామాగా ఈ సినిమా రాబోతుంది. శ్రీలీల ఇందులో కథానాయికగా నటిస్తుండగా.. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు.

## మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం!

పదమూడేండ్ల క్రితం ఎక్స్‌లో(అప్పట్లో ట్విటర్) ప్రొఫైల్ ఓపెన్ చేశారు సమంత. కానీ ఎందుకో కొనసాగలేకపోయారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టీవ్‌గా ఉండే సామ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లలో బిజీబిజీగా ఉంటారు. ఎక్స్‌లో అకౌంట్ ఉన్నా దాన్ని పెద్దగా పట్టించుకోరు. అయితే.. తాజాగా మళ్లీ ఎక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు సామ్. 2023లో ఆమె 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' సంస్థ స్థాపించిన విషయం తెలిసిందే. ఇప్పుడా సంస్థపై తీసిన 'శుభం' అనే సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని ఎక్స్‌లో తెలుపుతూ.. 'పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం.. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా. ఇది నిజంగా నాకెంతో ప్రత్యేకం. గొప్ప ప్రారంభం కూడా' అంటూ రాసుకొచ్చారు. సామ్ ఒక్కసారిగా ఎక్స్‌లో ప్రత్యక్షమవ్వగానే ఆమె ఫాలోవర్స్ ఆనందం వెలిబుచ్చారు. 'వెల్‌కమ్ బ్యాక్ సామ్..', 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఎక్స్‌లో అంత యాక్టీవ్‌గా లేకపోయినా.. సమంతకు 10.2 మిలియన్ల ఫాలోవర్స్ ఉండటం విశేషం.

## ఆ ఒక్క సీన్ కోసమే రాజమౌళి వంద కోట్లు ఖర్చు పెడుతున్నాడా..!

ఓటమెరుగని విక్రమార్కుడిగా రాజమౌళి ఇండియా సినిమాని శాసిస్తున్నాడు. ఒకటిని మించి మరోలా ఆయన సినిమాలు ఉంటున్నాయి. చివరిగా ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంతో అనేక రికార్డులు తిరగరాసాడు. ఇక ఇప్పుడు మహేష్ బాబుతో భారీ బడ్జెట్ చిత్రం చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఎల్ నారాయణ సుమారు 1000 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాజెక్టు సంబంధించిన షూటింగ్ పార్ట్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు రెండు షెడ్యూల్ లను పూర్తి చేసిన జక్కన్న మూడో షెడ్యూల్ హైదరాబాద్ లోనే జరుపుతున్నాడని సమాచారం. ఈ మూవీలో గ్లోబల్ భామ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది. సలార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నాడు ఈ ప్రాజెక్టుకు స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్ కథను అందించారు. అమెజాన్ అడవుల్లో సాగే యాక్షన్ అడ్వెంచర్ గా సినిమా రూపుదిద్దుకుంటుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎమ్ ఎమ్ కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు. గ్లోబల్ స్థాయిలో ఈ మూవీని రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, రాజమౌళి చాలా కేర్‌తో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. ఒక్కో సీన్ ను నెక్స్ట్ లెవెల్లో తెరకెక్కించే ప్రయత్నం అయితే చేస్తున్నారట. ప్రతి ఒక్క ప్రేక్షకుడిని ఈ సినిమా ఎంగేజ్ చేసేలా ఈ చిత్రం ఉంటుందని అర్థమవుతుంది. ఈ సినిమాలో ఒక్క యాక్షన్ సీన్ కోసం రాజమౌళి భారీగా ఖర్చు చేస్తున్నాడనే టాక్ వినిపిస్తుంది. సినిమాలో ఐదు నిమిషాల పాటు ఉండే ఒక యాక్షన్ ఎపిసోడ్ కోసం దాదాపు 100 కోట్ల వరకు ఖర్చు పెడుతున్నట్టుగా సమాచారం . హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ నేపథ్యం లో తెరకెక్కుతున్న ఈ ఫైట్ కి భారీగా గ్రాఫిక్స్ వర్క్ కూడా ఉంటుందట. అందుకే ఆ రేంజ్‌లో ఖర్చు అవుతుందని అంటున్నారు. ఇక ఈ ఫైట్ కోసం ప్రత్యేకంగా ఒక సెట్ ని కూడా నిర్మించినట్టు సమాచారం.రెబల్ స్టార్ ప్రభాస్ తో నిర్మించిన చిత్రం బాహుబలి, బాహుబలి 2 లకి ఏకంగా 5 ఏళ్ల సమయం పట్టింది. ఇక ఆస్కార్ అవార్డును కొట్టిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాన్ని కూడా రాజమౌళి రెండేళ్ల పాటు చిత్రీకరించారు. మరి మహేష్ సినిమాని ఎన్నేళ్లలో పూర్తి చేస్తాడో చూడాలి.




## అజయ్ దేవగన్ 'రైడ్ 2' ట్రైలర్ రిలీజ్

యాక్షన్, మాస్, కామెడీ జానర్‌లతో పాటు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ఒకడు. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఆదాయపు పన్ను విభాగంలో సీనియర్ అధికారిగా పనిచేసే అమయ్ పట్నాయక్ (అజయ్ దేవగణ్) రాజకీయ నాయకులతో పాటు వ్యాపారవేత్తల ఇళ్లపై దాడులు చేస్తూ వారిని నిద్రలేకుండా చేస్తుంటాడు. అయితే, ఒక రాజకీయ నాయకుడి ఇంటిపై ఐటీ దాడి చేయాలని అమయ్ పట్నాయక్‌కి ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందుతాయి. ఈ సందర్భంలో దాడి కోసం ఆ ఇంటికి వెళ్లిన తర్వాత ఏం సంభవించిందనేది ఈ చిత్ర కథాంశంగా తెలుస్తోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com